www.peoplesnews.in
హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 255 మంగళవారం, మే 27, 2025 , పేజీలు - 12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## భారత్‌ను ద్వేషించడమే
# పాక్ పని




- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**గాంధీనగర్, మే 26 :** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు-రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు వివరాలు 2లో

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని
# కెసిఆర్ అన్నారు


- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క




**/హైదరాబాద్,మే26:** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి వివరాలు 2లో

## కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి


- అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**న్యూఢిల్లీ, మే 26 :** ప్రపంచదేశాలను గడగడలాడించిన కోవిడ్మళ్లీ భారత్‌లో వ్యాపిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1009 క్రియాశీల కేసులు నమోదు అయ్యాయి. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ వివరాలు 2లో

## రానున్న మూడ్రోజులు
# భారీ వర్షాలు

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు



**/హైదరాబాద్,మే26:** రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రా ల్లో నూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురు స్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో వివరాలు 2లో

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో
# మనదే విజయం

- ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
- గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్



**/హైదరాబాద్,మే26:** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం వివరాలు 2లో

# త్వరలోనే పిసిసి కార్యవర్గ మార్పు

- మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఒకే
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



**/న్యూఢిల్లీ,మే26:** ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ-అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మా ట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి వివరాలు 2లో



## కులగణన ముమ్మాటికీ
# రాహుల్ విజయం

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**/న్యూఢిల్లీ,మే26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని వివరాలు 2లో

## 2వ తేదీ నుంచి
# స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**/హైదరాబాద్,మే26:** అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాల యంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ వివరాలు 2లో

## కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ చీఫ్ సూచించారు.

## గిఫ్ట్ డీడ్ కోసం లక్ష లంచం డిమాండ్

### - ఎసిబికిచిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్

**ఖమ్మం,మే26:** ఓ రైతు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ సోమవారం ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడులో రెండువేల గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్‌ను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేశారు ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు ట్రాప్ చేసి సబ్‌రిజిస్ట్రార్‌కు సంబంధించిన డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ.30 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు.

## 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదో న్నతి పొందిన ఉద్యో గులకు పోస్టింగ్‌లపై మంత్రి గారు సమీక్షించారు. మంత్రి గారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ పక్రి యను మరింత వేగవంతం చేయడంలో భాగం గా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అద నంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

### - కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు



**/హైదరాబాద్,మే26:** భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సం బంధించి 28న విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొం ది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమా ధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వా త హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయ న కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానఅని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

**హైదరాబాద్,మే26:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును

## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోదీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమా బాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## త్వరలోనే పిసిసి కార్యవర్గ మార్పు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించా డు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాం గ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రా న్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియా మకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**/సిద్దిపేట,మే26:** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు.




స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## అక్రమ మొరం దందా పై తాసిల్దార్ కు వినతి పత్రం



**రేగొండ మే 26(పీపుల్స్ న్యూస్):** రేగొండ రావులపల్లి లో గల లంబడి కుంటలో అక్రమ మొరం దందాపై రేగొండ తహసిల్దారు కు వినతి పత్రం అందజేశారు రావులపల్లి ఎస్సీ కాలనీ నివాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది వ్యక్తులు చెరువులోని మొరం ను అక్రమంగా అమ్ముకుంటూ చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని దళిత కాలనీలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం లేకుండా చెరువులు గుల్ల చేస్తున్నారని ఇప్పటికైనా ఉన్నత అధికారులు చెరువును కాపాడాలని చెప్పారు. ఇప్పటికైనా మండల అధికారులుస్పందించి చెరువులు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండెల. రవి,రత్న మల్లయ్య మేకల. పోషాలు,పెండల. చిరంజీవి, మేకల రాజు పెండెల. రాజు, రత్న మొగిలి రత్న మధు మేకల శివ, తదితరులు వున్నారు

## ప్రజావాణికి 40 ఫిర్యాదులు



**ములుగు ప్రతినిధి మే 26 (పీపుల్స్ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధి కారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 13, గృహ నిర్మాణ శాఖకు 15, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళ పట్టివేత

**ములుగు ప్రతినిధి మే 26 (పీపుల్స్ న్యూస్):** సాయంత్రం 07 గంటల సమయం లో ములుగు మార్కెట్ రోడ్ లో గల పైడిమల్ల మొగిలి ఇంటి ప్రక్కన పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొనగా వారి వద్ద నుండి 9200/- రూపాయలు పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది పేకాట లో పట్టుబడిన 6 వ్యక్తులు

1)దొంతి రవి S/O రంగారెడ్డి R/o ములుగు
2)వలపదాసు శ్రీధర్ S/O పారశురాం ములుగు
3) ఎండి పాషా S/O ఖజా ములుగు
4) శ్రీరామ్ రవి S/O సమయ్య ములుగు
5) రాయల ప్రకాష్ S/O రంగారావు ములుగు
6) పైడిమల్ల మొగిలి ములుగు

పై ఆరుగురు వ్యక్తుల పై cr. No 200/2025 FIR నమోదు చేయడం జరిగింది.

## ఇలా పదే పదే నొప్పి వస్తే లైట్ తీసుకోకండి.. ప్రాణాల మీదకొస్తది..!



గుండెపోటు అనగానే అది ఒక్కసారిగా వస్తుందనే భావన చాలా మందిలో ఉంటుంది. కానీ నిజంగా చూస్తే.. శరీరం ముందుగానే కొన్ని సంకేతాలు ఇస్తుంది. అవి చిన్నవిగా అనిపించవచ్చు. అయితే వాటిని సమయానికి గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని తెలుసుకోవడం అవసరం. మన శరీరం మనకు ముందే కొన్ని సంకేతాలు ఇస్తుంటుంది. కానీ వాటిని తేలికగా తీసుకుంటూ ఉండటం వల్ల వాటి ప్రాముఖ్యత అర్థం చేసుకోలేకపోతాం. కొన్ని రోజుల పాటు వచ్చే ఈ సంకేతాలను సరైన సమయంలో గుర్తిస్తే గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. లేకుంటే అవే సంకేతాలు తర్వాత పెద్ద ప్రమాదానికి దారి తీస్తాయి. గుండెపోటుకు ముందు వచ్చే ముఖ్యమైన సంకేతం ఛాతీలో నొప్పి. ఇది చాలా మందిలో కనిపించే లక్షణం. ఛాతీలో ఒత్తిడి, మంటగా ఉండటం, బరువుగా అనిపించడం జరుగుతుంది. ఇది ఎడమవైపు లేదా మధ్యలో అనిపించొచ్చు. కొంతమంది దీన్ని చిన్న నొప్పిగా భావించి పట్టించుకోరు. కానీ ఇది ప్రమాదానికి సంకేతం కావచ్చు. ఎడమ చేతి, భుజం, వేళ్లలోనూ ఒక్కసారిగా నొప్పి మొదలవుతుంది. అది ఛాతీ నుండి పాకి వస్తుంది. ఎలాంటి పని చేయకపోయినా అలాంటి నొప్పి అనిపిస్తే ఇది గుండెపోటు వచ్చే ముందు హెచ్చరిక కావచ్చు. అలాంటి పరిస్థితిలో వెంటనే డాక్టర్ ని కలవడం మంచిది. గుండెపోటు వస్తున్నప్పుడు కొందరికి కడుపులో భారంగా అనిపించొచ్చు. అది అజీర్ణంగా గానీ, గ్యాస్ వచ్చినట్లు గానీ అనిపిస్తుంది. అయితే ఇది ఒక మేల్కొలుపు సంకేతం కావచ్చు. దీనిని సరదాగా తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలి. కొన్ని సందర్భాల్లో ఏ పనీ చేయకపోయినా ఊపిరి పీల్చుకోవడం కష్టంగా అనిపించవచ్చు. చాలా అలసటగా కూడా ఉంటుంది. ఇది గుండె బాగా పని చేయడం లేదన్న సూచన కావచ్చు. ఇలా తరచూ అనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. ఛాతీలో మళ్లీ మళ్లీ నొప్పి వస్తుంటే దాన్ని తక్కువగా చూడకూడదు. తక్షణమే డాక్టర్ ను కలవాలి. కుటుంబంలో ఎవరైనా గుండె సమస్యతో బాధపడితే మిగతా సభ్యులు జాగ్రత్తగా ఉండాలి. 40 ఏళ్లు దాటిన తర్వాత ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. గుండెపోటు అనేది ఒక్కసారిగా వచ్చే విషయం కాదు. శరీరం ముందే కొన్ని లక్షణాలు చూపు తుంది. ఆ సంకేతాలను సమయానికి గుర్తించి వైద్య సలహా తీసుకుంటే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. మీ శరీరం చెబుతున్న మాటలు వినండి. చిన్న నొప్పి అయినా పట్టించుకోండి.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**ములుగు ప్రతినిధి మే 26 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం తో ముగిసినా సరస్వతి పుష్కరాలు

**భూపాలపల్లి :మే26 (పీపుల్స్ న్యూస్):** భూపాలపల్లిజిల్లా కాళేశ్వరం లో ఆధ్యాత్మికత తో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నా నాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుం టున్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా మార్చారు. ఈ సాయంత్రం 7 గంటలకు త్రివేణి సంగమంలో సప్తహా రతులు జరగనున్నాయి. అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారు లు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందు లు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పుష్కర స్నానానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రానున్నారు. అనంతరం ముగింపు వేడుకల్లో పాల్గొని నవరత్నామాల హారతిని దర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, నాగఫణి శర్మలు పాల్గొంటారు. పుణ్యస్నానం అనంతరం భక్తులు క్యూలైన్లలో బారులు తీరుతూ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. సరస్వ



తీ మాత, శుభానం దదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరో వైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ. చెన్నారం గ్రామంలో ఆనందోత్సాహం

**నేలకొండపల్లి / ఖమ్మం/ మే 26. (పీపుల్స్ న్యూస్ ):** నెలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సోమవారం రోజు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. సామాజిక న్యాయం మరియు పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, లబ్ధిదారుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు. పలు సంవత్సరాలుగా ఇంటి కలలు కనుకుంటున్న పేద కుటుంబాలకు ఇది ఒక దేవుని వరం లా మారింది. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు భావోద్వేగంతో స్పందిస్తూ, తమ జీవితాల్లో ఎంతో గొప్ప వెలుగులు నింపిన ప్రభుత్వానికి



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పేదలకు ఇంటి మంజూరు ద్వారా ప్రభుత్వ సంకల్పం సాఫల్యాన్ని సాధించింది. ఈ విధంగా గ్రామీణ




ప్రాంతాల్లో జీవన ప్రమాణాల మెరుగుపరచు దిశగా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమైంది. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని పేద ప్రజలకు చేరవయ్యేలా ప్రభుత్వం చర్యలు కొనసాగించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.


## ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ




**ఖమ్మం, మే -26 ( పీపుల్స్ న్యూస్ ):** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియా సుల్తానా, ఎం. సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు రెండవ లిస్ట్ లోకి వెళ్ళాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలోనే ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వేంసూరు మండలం కుంచపర్తి



గ్రామానికి చెందిన కర్లి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నా నని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు తెలిపారు. తల్లాడ మండలం బాలప్పేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను 2008 నుంచి బాలప్పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్ గా పని చేస్తున్నా నని, తనకు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కల్పించాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ





అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఎ.సి.బి. కి పట్టుబడ్డ ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్

### తల్లంపాడు ఓ రైతు నుండి డబ్బులు డిమాండ్, 30000 లంచం స్వీకరిస్తూ పట్టుబడ్డ వైనం, ప్రైవేటు వ్యక్తుల ద్వారా లావాదేవీలు ఎన్నో..?.

**ఖమ్మం రూరల్ / మే26/ ( పీపుల్స్ న్యూస్ ):** గత కొంతకాలంగా పనికి ఓ రేటు చొప్పున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు పత్రికలు ప్రముఖంగా ఇటీవల కాలంలో ప్రచురించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ పలు విచారణలు ఎదుర్కొన్న కానీ, పనితీరులో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడంతో లంచం సమర్పించుకోలేక కొందరు రైతులు వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. పూర్తి వివరాల్లోకెళ్తే ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం అవినీతి అక్రమాలకు



అడ్డాగా మారిందని పలువురు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు కు చెందిన రైతు భూమి గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్ రైటర్ తో సంబంధిత పత్రాలు తయారు చేసుకున్న తర్వాత సదరు సబ్ రిజిస్ట్రార్ అరుణ బాధిత రైతు నుండి 50వేల రూపాయలను లంచంగా డిమాండ్ చేయడంతో కుదిరిన లావాదేవీల మేరకు 30 వేల రూపాయలను సోమవారం అందజేస్తుండగా ఏసీబీ డిఎస్పి వై రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ చాకచక్యంగా మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరావు కూడా అదుపులోకి తీసుకొని రిజిస్ట్రార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించడంతో ఖమ్మం జిల్లాలో సంచలనంగా మారింది. కాగా కార్యాలయం పనిచేసే రోజులలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ నిత్యం బిజీ బిజీగా ఉంటారని పలువురు ఆరోపిస్తున్నారు.

## మీరూ వంటల్లో ఎండు కొబ్బరి వాడుతున్నారా? ఇది ఆరోగ్యానికి మేలేనా..

దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండు కొబ్బరి..దాదాపు ప్రతి ఇంటికి వంట గదిలో కొబ్బరి ఉంటుంది. ముఖ్యంగా దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండు కొబ్బరి ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. ఇందులో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మెదడు పనితీరు, పేగు ఆరోగ్యం, హార్మోన్లు, రోగనిరోధక శక్తికి సహాయపడతాయి. దీని వినియోగం అధిక కేలరీలు, సంతృప్త కొవ్వు వంటి ప్రమాదాలను నివారిస్తుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. అదనంగా, కొబ్బరి ఆరోగ్యకరమైన కొవ్వుకు మంచి మూలం. లారిక్ యాసిడ్ వంటి ఫైబర్ పేగు చలనశీలతను మెరుగుపరుస్తుంది. రాగి, సెలీనియం, జింక్ వంటి ఖనిజాలు వృద్ధాప్యంలో వచ్చే వాపు, వ్యాధులను తొలగించడంలో సహాయపడతాయి. ఎండు కొబ్బరి వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఇవే..మెదడు, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడుకు ప్రత్యామ్నాయ శక్తి వనరు. లారిక్ ఆమ్లం తేలికపాటి యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. మొత్తం న్యూరోఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. తక్కువ కార్బ్ లేదా మానసిక స్పష్టత కలిగిన వారు కొబ్బరి తప్పనిసరిగా తినాలి. జీర్ణక్రియకు సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను స్థిరీకరిస్తుంది. కొవ్వు ఆక్సీకరణను పెంచుతుంది. నెమ్మదిగా ప్రేగు కదలికలు, తక్కువ చక్కెర స్థాయిల నియంత్రణకు సహాయపడుతుంది. ఎండు కొబ్బరి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. కొవ్వు పదార్థం టెస్టోస్టెరాన్, కార్టిసాల్, ఈస్ట్రోజెన్ సమతుల్యతను కాపాడుకునే స్టెరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది పురుషుల సంతానోత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పేగు వృక్షజాలం దెబ్బతినకుండా కాపాడుతుంది.

## పార్వతీపురం మున్సిపల్ కొళాయిలు బురద నీటితో రోగాలు

**కుళాయిల్లో స్వచ్ఛమైన మంచినీరు ఇవ్వాలి.**
**గ్రామదేవత పండుగకు ఇబ్బంది లేకుండా చూడాలి.**
**తాగునీరు పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి.**
**సాలూరు పండుగలో అధికారుల వైఫల్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.**
**సబ్ కలెక్టర్ కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



**పార్వతీపురం : మే 25,** :పార్వతీపురం మున్సి పాలిటీ కొళాయిల్లో గత రెండు రోజుల్లో బురద నీరు వస్తుంది. దాని వలన ప్రజలు జలుబు,దగ్గు, గొంతు నొప్పి తదితర రోగా లు బారిన పడుతున్నారన్నారు. తక్షణమే పార్వతీపురం మున్సి పాలిటీ కుళాయిల్లో స్వచ్ఛమైన మంచి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో రానున్న గ్రామ దేవత పండగకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఇటీవల జరిగిన సాలూరు గ్రామదేవత పండుగలో అధికారుల వైఫల్యాన్ని దృష్టిలో పెట్టుకొని పార్వతీపురం పండగలో ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సంద ర్భంగా వినతి పత్రం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

## పోడు రైతుల సాగుబడిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయం

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు....**






**పెంచికల్ పేట్:మే 26** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట మండలంలోని జైహింద్ పూర్ శివారులో ఫారెస్ట్ అధికారులు పోడు భూములను దున్ని చెట్లు నాటే కార్యక్రమం మొదలు పెడుతున్నారనే సమాచారం తెలుసుకుని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోడు రైతులతో మాట్లాడుతూ కొత్తగా అటవీ భూమిని ఆక్రమించవద్దని హితవు పలికారు. అలాగే పోడు రైతులను ఇబ్బంది పెట్టి వారి జీవనోపాధికి అంతరాయం కలిగించవద్దని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. రెండు రోజుల క్రితం అటవీ శాఖ మంత్రికొండా సురేఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ సంవత్సరం ఫారెస్ట్ ల్యాండ్ రిట్రీవల్ పేరిట పోడు భూముల్లో చెట్లు నాటేది లేదని ఫారెస్ట్ అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు రైతులు ఎవరూ అధైర్య పడద్దని వారికి అండగా నిలిచి వారి సాగుబడికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## నీటి సమస్య తీర్చాలంటూ మురుగు నీటి సమస్య తీర్చాలంటూ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నాయకులు బైరీ ప్రవీణ్ కుమార్

**సిద్దిపేట జిల్లా** సోమవారం రోజు స్థానిక సిద్దిపేట పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల పశువుల సంత (అంగడి) ఎదురుగా ఉన్న బ్రిడ్జి కిందనుండి ప్రవహించే ఎర్ర చెరువు కాలువలో పట్టణ వ్యర్థాల మురుగునీరు కలిసి, ఆ పరిసర ప్రాంతాల్లో పంట భూములు పం టలు పండించడానికి వీల్లేకుండా కలుషితం చేస్తున్నాయని, ఆ మురుగు నీటి కాలువ కారణంగా మా జీవనాధారమైన వ్యవసాయాన్ని చేసుకోలేక పోతున్నామని తద్వారా తాము జీవనాధారం కోల్పోతున్నామని స్థానిక రైతులైన శ్రీహరి, పరశురాములు, లుక్క నగేష్, రాజు తదితరులు వచ్చి తమ సమస్యను సిద్దిపేట స్థానిక నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ డిసిసి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ బైరి ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెను వెంటనే స్పందించి కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి బాధితులు అందరిని తీసుకొనివెళ్లి వారి సమస్యను జిల్లా కలెక్టరకి విన్నవించి అదేవిధంగా సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మరియు ఇరిగేషన్ శాఖ ఏ ఈ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి మురుగునీటి కాలువను నిర్మించి మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వెంబడి వేయవలసిన దారిని వేసి స్థానిక రైతుల



BAIRI PRAVEEN KUMAR
ADVOCATE M.A., LL.B.,
DCC LEGAL CELL GENERAL SECRETARY, SIDDIPET
38th Ward Incharge

Date : 26-05-2025

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారికి

విషయం: సిద్దిపేట పట్టణంలోని సిరిసిల్ల రోడ్లో గల పశువుల అంగడి ఎదురుగా ఉన్న బ్రిడ్జ్ సమీపంలో మురుగు నీటి కాలువను నిర్మించి సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి

ఆర్య,

[illegible]

Copy To:
1. మున్సిపల్ కమిషనర్ సిద్దిపేట.
2. ఇరిగేషన్ ఏఈ, సిద్దిపేట.

# 1-2-119, Mochigally, SIDDIPET - 502 103. (T.G.)
Cell : 9346904008

కష్టాలను తీర్చాలని అభ్యర్థించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...


**చిన్న కోడూరు మండలం చెర్ల అంకిరెడ్డి పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..**



**సిద్దిపేట జిల్లా** అంబేద్కర్ చీకటిలో ఉన్న వారికి దారి చూపించాడు. ఆయన చదివిన చదువుకు లండన్ లో అయినా అమెరికా లో అయినా పెద్ద ఉద్యోగం వస్తుంది కానీ తన చదువుకు స్వార్థం కోసం కాకుండా భారతదేశం కోసం రాజ్యాంగం రచించారు. గొప్ప చదువులు చదివి దేశం కోసం పని చేశాడు. బోధించు, సమీకరించు పోరాడు అనే గొప్ప సూత్రాన్ని అంబేద్కర్ చెప్పిండు. అంబేద్కర్ ఆశయాలను పాటించే బాధ్యత మనపై ఉండాలి. నిజానికి సమాజం ఇంత ప్రశాంతంగా ఉంది అంటే ఆయన ముందు చూపే కారణం మహిళలకు పురుషులకు సమాన అవకాశాలు ఇచ్చారు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన వెంటనే మహిళలకు ఓటు హక్కు కల్పించారు. కుల మత వర్ణ లింగ బేధాలు లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించారు. అంబేద్కర్ జయంతి వర్ధంతి లను జరుపుకోవడం కాదు ఆయన ఆశయాలను పాటించడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి. తెలంగాణ రాష్ట్రం కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే వచ్చింది కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అసెంబ్లీ తీర్మానాలు అవసరం లేదు. ఆర్టికల్ 3 ఉంటే చాలు అని ఆనాడే రాసారు. అందుకే అంబేద్కర్ అందరివాడు.. కానీ తెలంగాణకు మరింత దగ్గరివాడు. దేశంలో ఏ సచివాలయానికి అంబేద్కర్ పేరు లేదు. తెలంగాణలో అత్యద్భుతంగా కట్టుకున్న సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం. అంతే కాకుండా హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కట్టుకున్నాం ఎవరైనా బయట దేశాల్లో చదువాలనుకునే వారికి అంబేద్కర్ ఓవర్ సీస్ స్కాలర్ షిప్ ను అమలు చేశాం. సమాజంలో కుల అసమానతలు పోవాలంటే విద్య అనేది చాలా అవసరం. అందరికీ విద్య అందుబాటులో ఉండాలని గురుకులాలను నిర్మించాం. మనం నిజంగా పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్య ఒక్కటే... చదువును ఇవ్వండి వాళ్లే వారిని కాపాడుకుంటారు. విద్య అనేది ఉద్యోగం కోసమే కాదు.. మనిషికి మంచి ఆలోచన ఇస్తుంది. విలువలతో కూడిన జీవనాన్ని ఇస్తుంది. మన హక్కులను పొందడానికి ఉపయోగపడు తుంది. మగ ఆడ పిల్లలు ఆమె తేడా లేకుండా అందరికీ సమాన మైన విద్యను అందించాలి. ఈ రోజుల్లో ఆడ పిల్లలు కూడా అద్భుతాలు సృష్టిస్తున్నారు. మగ పిల్లలు ఆడ పిల్లలు సమానమే.. అందుకే అందరికీ విద్య అందించండి. ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం వేడుకలు నేను నా కుటుంబంతో జరుపుకోను. ఎస్సీ ఎస్టీ హాస్టల్లో జరుపుకుంటాను. మీకు ఏమైనా ఇబ్బందులుంటే నాకు చెప్పండి. నేను చూసుకుంటాను. ఆడపిల్లలు డిగ్రీ చదవాలంటే కేసీఆర్ గారు ఆరోజే 75 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను నిర్మించారు. అంటరానితనం లాంటి ఏదైనా సమస్యలు ఉంటే నాకు ఒక్క మెసేజ్ చేయండినేను చూసుకుంటాను..

## ప్రజలను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం..

**ఇచ్చేవి బంజేసండ్రు... ఇచ్చిన మాట తప్పిండ్రు...**
**నేడు రెండు పంటలు పండుతున్నాయి అంటే కాళేశ్వరం జలాల తోనే...**
**చౌడాలమ్మ దయతో.. మి అందరి దీవెన లతో మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని బాగుచేసుకుంటాం..**
**చౌడాలమ్మ ప్రతిష్టా మహోత్సవం కు లక్ష రూపాయల విరాళం అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..**





**సిద్దిపేట జిల్లా** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం లోని శ్రీ చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..
పుల్లూరు గ్రామం అంటే.. పుల్లూరు బండ జాతర గుర్తు వస్తుంది... అ జాతరోలే ఈరోజు చౌడలమ్మ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది... చాలా సంతోషం... చౌడలమ్మ దయతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలి.. ఐక్యత తో పండుగ చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం లో జరుగుతున్నా శ్రీ చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్న రంగానాయక సాగర్ ద్వారా కాళేశ్వరం నీళ్లతో పుల్లూరు బండ నర్సింహా స్వామి పాదాలు కడుగుతా అని మాట ఇచ్చిన ఇచ్చిన ప్రకారం బండ కింద నుండే కాలువ పారుతుంద లేదా..బండ మీద కు సిసి రోడ్డు.. లైట్స్.. వాటర్ ట్యాంక్... ఆలయ అభివృద్ధి.. ఫంక్షన్ హాల్....పుల్లూరు గ్రామం మీద నుండే రింగ్ రోడ్డు.. పుల్లూరు యాదవ సంఘానికి మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు... మొదటి సంఘానికి భవనం కట్టించాము... ఇంకో సంఘానికి మూడు లక్షల 50 వేల రూపాయల ఇవ్వడం జరిగింది యాదవులకు 25 గొర్రెల షెడ్లను కట్టి ఇవ్వడం జరిగింది... ఇవి కట్టడానికి మీరే హిటాచి పంపిస్తే గ్రామపంచాయతీ నుంచి డీజిల్ పోయించుకొని ఈ గుట్టనంత సాఫ్ చేయించడం జరిగింది ... మీరు అడగానే షెడ్లకు ఒక్కొక్కరికి రెండు గుంటల చొప్పున పట్టా సర్టిఫికెట్లు కూడా ఇప్పివ్వడం జరిగింది...ఇక్కడ ఈ గొర్ల షెడ్లు కట్టుకోవడం వల్ల మీరు యాదవులు దుర్గమ్మ గుడి కట్టుకున్నార చౌడాలమ్మ గుడి కట్టుకున్నారు అలాగే రజకులు మడేల్ అయ్యా గుడి కూడా ఇక్కడే కట్టుకోవడం జరిగింది. ఈ గొర్ల షెడ్లకు మన ప్రభుత్వము ఉన్నప్పుడు 10 లక్షల రూపాయలు రూమ్ కు సాంక్షన్ చేస్తే ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే ఆ డబ్బులు క్యాన్సల్ అవ్వడం జరిగింది. అలాగే మల్లన్న గుడికి బోర్ వేపించి మోటర్ కూడా ఇప్పివ్వడం జరిగింది.. మొన్నటికి మొన్న మా పుల్లూరు గ్రామ రైతుల కోసం పంటలు ఎండిపోకుండా మీ సొంత డబ్బులతో కాలువ తీపించి బండ చర్లపల్లి చెరువులోకి నీళ్ల అందించాము.. బండి జేసీబీ కి డ్రైవర్ కి తో నా స్వంత డబ్బులు ఇచ్చినం..ఆ కాల్వల ద్వారా మోటార్లు వేసుకుని పంట పండించుకోగలిగామన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు.. ఇచ్చేవి బంజేసండ్రు... ఇచ్చిన మాట తప్పారన్నారు.. కాళేశ్వరం జల్లాలతో ఈరోజు రెండు పంటలు పండుతున్నాయని.. రంగనాయక సాగర్ ద్వారా సిద్దిపేట లో ఎండాకాలం కూడా మత్తల్లు దుంకుతున్నాయని కాళేశ్వరం జలాలు సాక్ష్యం అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కు ఇచ్చిన మాటలు తప్పిందని.. కెసిఆర్ ఉన్నప్పుడు 200 పెన్షన్ ను 2000చేసారని గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే 4వేల పెన్షన్ చేస్తా అన్నారు.. 4వేలు దేవుడు ఎరుగు కానీ రెండు నెలల పెన్షన్ ఎగొట్టిండ్రన్నారు.. మహిళలకు 2500 ఇస్తా అన్నారు.. తులం బంగారమని చెప్పారు అన్ని ఉట్టి మాటలే అయ్యాయ్.. ప్రజలకు కి ఇచ్చిన ఒక్కహామీ సరిగ్గా చేయలేదని ఆగం ఆగం సగం సగం చేసారన్నారు.. ఈ సందర్భంగా హరీష్ రావుని సన్మానించారు.. ఆలయం కు లక్ష రూపాయలవిరాళన్ని అందజేశారు..

## 32వ డివిజన్ అభివృద్ధిలో భాగంగా జై భీమ్ స్మశాన వాటికలో బోరు వేయించిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ - రవి,



**వరంగల్ జిల్లా: మే. 26**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లోని జై బీమ్ స్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ - మురళీధర్ రావు ఆదేశాను సారం స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ - రవి బోరు వేపించడం జరిగిందిస్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ- రవి మాట్లాడుతూ..డివిజన్ అభివృద్ధి పనుల్లో భాగంగా స్మశాన వాటికలో ప్రాంగణం లోపల స్నానపు గదులు, రూములలో లాకర్లు వంటి మొదలైన సదుపాయాలు ఏర్పాటు కానున్నాయని కార్పొరేటర్ అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అలాగే నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయించి ఎన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సందీప్, బొమ్మల అంబేద్కర్, నీలం మల్లేశం, నీలం వినీత్ ,అదేవిధంగా సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారుద

## ఓదెల వ్యవసాయం పత్రిక ప్రకటన



**ఓదెల: మే 26** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని 28 మే 2025 తేదీ రోజు జీలకుంట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,అనే కార్యక్ర మం ఉంటుంది అని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. కార్యక్రమం లో కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలు వస్తున్నారు. కార్యక్రమంలో వారు రైతులకు వ్యవసాయం పై పలు సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమం బుధవారం రోజు ఉదయం 8.00 గం కి జీలకుంట గ్రామ పంచాయతీ దగ్గర నిర్వహించనున్న ట్లు తెలిపారు. కార్యక్రమానికి ఓదెల మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సాగులో సమస్యలు పరిష్కారం మరియు నూతన వ్యవసాయ పద్ధతులు విత్తనాల గురించి తెలుసుకోవాలన్నారు.

## సిరిసిల్లలో రాజుకున్న ప్రోటోకాల్ రగడ కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత**
**ఇరు పార్టీ నేతలను పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు**





**రాజన్న సిరిసిల్ల :**అధికారిక కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక బిఆర్ఎస్ నాయకులు అభ్యం తరం వ్యక్తం చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సీఎం చిత్రపటం పెడతామం టూ ఎమ్మెల్యే కార్యాలయానికి రావడం జరిగింది ఈ సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చిన చేరుకున్న కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న బిఆర్ఎస్ నేతలు ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర తోపులాట పోలీసుల లాఠీ ఛార్జ్ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగినా బిఆర్ఎస్ నేతలు పలువురు నాయకులకు గాయాలు. ఇరుపార్టీల నేతలను పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

## నాటు సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దటమే నవోదయం 2.0 లక్ష్యం.

**ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో నాటు సారా నిందితులకు హెచ్చరించారు.**



**కురుపాం నియోజకవర్గం : మే 26,** పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజ కవర్గం, జియ్యమ్మ వలస మండలం లో నవోదయం 2.0 లో భాగంగా 2025.05.26. సోమవారం కురు పాం, జియ్యమ్మ వలస మండల పరిధిలోగల నాటు సారా కేసుల్లో పట్టుబడిన 18 మంది, అదేవిధంగా నాటు సారా తయారీకి బెల్లం సరఫరా చేస్తున్నారన్న అభియుగంపై ముగ్గురు వ్యాపారస్తుల్ని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్స్ ముందు హాజరు పరిచారు. ఆయన మాట్లాడుతూ మరల మీరు ఒక సంవత్సరంలో నాటు సారా కేసులో పట్టుబడినట్లయితే రెండు లక్షల రూపాయలు జరీమాన విధించడం జరుగు తుందని, అలాగే అపరాధ రుసుము చెల్లించలేని పక్షంలో వారిని రిమాండ్ కు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా నాటు సారా ఆరోగ్యానికి హాని చేస్తుందని, ఇటువంటి వ్యాపారం నివసించే వారిపైన చట్టపరంగా తగుచర్యలు తీసుకుంటామని, నాటు సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దటమే నవోదయం 2.0 లక్ష్యం అని జియ్యమ వలస మండల ఎమ్మార్వో ఎన్. చిన్నారావు, కురుపాం మండల ఎమ్మార్వో రమణయ్య హెచ్చరించారు.

## అనేక వ్యాధులను తగ్గించే ఈ మొక్క.. మన ఇంటి చుట్టూనే పెరుగుతుంది.. కనిపిస్తే వదలకండి..

మన వంట ఇంటి పోపు దినుసుల్లో వాము కూడా ఒకటి. ఇది ఎంతో సువాసనను కలిగి ఉంటుంది. దీన్ని కూరల్లో వేస్తే మంచి రుచి, వాసన వస్తాయి. అయితే కేవలం వాము గింజలు మాత్రమే కాదు, మనకు వాము ఆకులు కూడా లభిస్తాయి. ఈ మొక్క చాలా మంది ఇళ్లలో పెరుగుతూనే ఉంటుంది. కానీ దీన్ని వాము ఆకు మొక్క అని ఎవరూ గుర్తు పట్టి ఉండరు. ఈ మొక్క ఆకులను కూడా మనం పలు వ్యాధులను తగ్గించేందుకు ఉపయోగించవచ్చు. వాము ఆకుల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. దీంతో అనేక లాభాలు పొందవచ్చని వైద్యులు అంటున్నారు అనేక వ్యాధులను తగ్గించే ఈ మొక్క.. మన ఇంటి చుట్టూనే పెరుగుతుంది.. కనిపిస్తే వదలకండి.. మన వంట ఇంటి పోపు దినుసుల్లో వాము కూడా ఒకటి ఇది ఎంతో సువాసనను కలిగి ఉంటుంది. దీన్ని కూరల్లో వేస్తే మంచి రుచి, వాసన వస్తాయి. అయితే కేవలం వాము గింజలు మాత్రమే కాదు, మనకు వాము ఆకులు కూడా లభిస్తాయి. అనేక వ్యాధులను తగ్గించే ఈ మొక్క.. మన ఇంటి చుట్టూనే పెరుగుతుంది.. కనిపిస్తే వదలకండి జీర్ణ సమస్యలకు..వాము ఆకులను నేరుగా అలాగే నమిలి తినవచ్చు. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గుతుంది. కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల్లో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

# నోటీసులు VS నోట్ల కట్టలు.!?

## ఇస్తే ఒకలా... ఇవ్వకపోతే మరోలా.!



**కుత్బుల్లాపూర్ : మే 26 (పీపుల్స్ న్యూస్)**


గాజులరామారంలో అనేక నిర్మాణాలు అనుమతులకు మించి నిర్మాణం జరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలని అధికారులకు తెలిసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. నామమాత్రపు అనుమతులు తీసుకొని అడ్డగోలుగా అంతస్తులు పెంచుతున్ననిర్మాణాలు ఎన్నో ఉన్నాయి. మైసూర్ బేకరీ ఎదురుగా ఓ నిర్మాణదారుడు G+2 రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని G+4 కమర్షియల్ నిర్మాణంగా మలచడంతో పాటు ఎలాంటి అనుమతి లేకుండా భారీ సెల్లారును నిర్మించారు. కానీ ఇంతవరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన అనుమతులు ఉల్లంఘించి నిర్మిస్తున్నప్పటికీ ఇంతవరకు అలాంటి అక్రమ నిర్మాణాలకు ఒక్క నోటీస్ కూడా ఇవ్వకుండా అధికారులే మద్దతు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. సెల్లార్లకు ఎలాంటి అనుమతి లేకపోయినప్పటికీ కనీసం నోటీస్ కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు స్థితిలో టౌన్ ప్లానింగ్ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు ముడుపులు ఇస్తే ఒకలా... ఇవ్వకపోతే మరోలా ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ అధికారికి మడుపులు చెల్లించుకుంటే .. ఆ నిర్మాణంపై ఏకంగా ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు అది అక్రమ నిర్మాణం అని ఫిర్యాదులు చేసినప్పటికీ వారు మాత్రం వాటిని పెడచెవిన పెడతారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇవ్వకపోతే.. మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నట్లు తెలుస్తోంది. గంటకు ఒక మారు అక్రమ నిర్మాణం దగ్గరకు వెళ్లి నోటీసులు ఇస్తామని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు ఆ ప్రాంతంలో ఉండే పెద్ద మనుషుల చేత కూడా ఒత్తిడి తెప్పిస్తున్నట్లు తెలుస్తుంది.

**అధికారుల నిర్లక్ష్యం.. కార్మికులకు ఏది భరోసా..!**

సర్కిల్ 26 గాజుల రామారమం పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లేకుండా పోతుందని ప్రజల గగ్గోలు పెడుతున్నారు. బహుళ అంతస్తులు పైన ఏలాంటి రక్షణ జాగ్రత్తలు తీసుకోకుండా ఎంతోమంది కార్మికులు అరిచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. నిర్మాణదారులు, బిల్డర్లు కార్మికుల ప్రాణాలకు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఇలాంటి సమయంలో అధికారులు, కార్మిక విభాగపు అధికారులు భయానకా పరిస్థితులలో పనులు చేస్తున్న కార్మికులకు ఇంటి యజమాను నుండి జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన గతంలో కార్మికులకు ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సర్కిల్ 26 పరిధిలోని మైసూర్ బేకరీ కి ఎదురుగా జరుగుతున్న అక్రమ నిర్మాణం పై అధికారులు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనియెడల అక్రమ నిర్మాణాలు వలన జరిగే నష్టాలకు కారకులుగా అధికారులే బాధ్యత తీసుకోవాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
26 May 2025 - Page 5

అధికారులకు ముడుపులు..!

యజమానులకు అంతస్తులు..!
మైసూర్ బేకరీ కి ఎదురుగా అక్రమ నిర్మాణం.!

## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధన : ఎంఈఓ చందా రమేశ్

**రాజాపేట, మే 26 :** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన అందుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట ఎంఈఓ చందా రమేశ్ అన్నారు. సోమవారం బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లగా గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించినట్లు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేలా, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించనున్నట్లు వెల్లడించారు.తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి కష్టాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్,




ప్రాథమిక హెచ్‌ఎం సోమ సత్తిరెడ్డి, పాఠశాల చైర్మన్ కలకుంట్ల కవిత, ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేశ్, జూకంటి కరుణాకర్, చిక్క ఉదయ్ కుమార్, చింతకింది శ్రీనివాస్, ఇండ్ల రామచందర్, అంగన్‌వాడీ టీచర్లు రజిత, సుజాత, మహాలక్ష్మి, జీవనజ్యోతి పాల్గొన్నారు.

## పాఠశాలకు రంగులు వేస్తుండగా విద్యుదాఘాతం.. ఒకరికి తీవ్ర గాయాలు

**బజార్ హత్నూర్ :** మండలంలో చందునాయక్ తండాలో విద్యుదాఘాతంతో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. తండాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రంగులు వేయడానికి ఉత్తరప్రదేశ్‌మహారాజ్ గంజ్ జిల్లాకు చెందిన కూలీలు వచ్చారు. సోమవారం సోను కూలీ టేబుల్ పైకి ఎక్కి రంగులు వేస్తూండగా విద్యుత్ వైర్లు తగిలి కిందపడ్డాడు. దీంతో అతడి తలకు గాయాలు కావడంతో సహచర కూలీలు హుటాహుటినా బజార్ హత్నూర్ ప్రాథమిక ఆసుపత్రి కి తరలించారు. వైద్య ధికారి డాక్టర్ శిల్ప ప్రాథ



మిక చికిత్స అందించిమెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రం లోని రిమ్స్ కు తరలించారు.

## శ్రీకాకుళం జిల్లాలో విషాదం.. విద్యుదాఘాతంతో ముగ్గురు మృతి

**అమరావతి :** ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. జిల్లాలోని కంచిలి మండలం తలతంపరలో గ్రామ దేవతల ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉత్సవాలు జరుగుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తెగి పడ్డాయి.ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై మంత్రి అచ్చెన్న నాయుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన



ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ దేవత ఉత్సవాల్లో ఇలాంటి ఘటన జరగటం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు


## వడోదరలో మోదీ రోడ్ షో.. పూలు చల్లిన కల్నల్ ఖురేషి కుటుంబం

**వడోదర:** ప్రధాని మోదీ ఇవాళ గుజరాత్‌లోని వడోదరలో రోడ్ షోనిర్వహించారు. ఆ రోడ్ షో సమయంలో.. ఆర్మీ ఆఫీసర్ కల్నల్ సోఫియా ఖురేషికి చెందిన కుటుంబం.. మోదీపై పూలు చల్లారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఇవాళ గుజరాత్ చేరుకున్నారు. మే 8వ తేదీన ఆపరేషన్ సింధూర్ గురించి మీడియాతో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడిన విషయం తెలిసిందే. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టారు. అయితే ఆ సైనిక చర్యపై కల్నల్



సోఫియా అప్‌డేట్స్ ఇచ్చారు. గుజరాత్ రోడ్‌షోకు చెందిన ఫోటోలను ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు.

## ముంబయిలో భారీ వర్షాలు.. 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!



**ముంబయి** ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విఖ్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది.

# చంద్రబాబు చేతిలో సీఎం రేవంత్ ఓ కీలుబొమ్మ.. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సెటైర్లు

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. ఎవరికి దొరికింది వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సీఎం, మంత్రులు ఎవరి దోపిడీ వాళ్లదేనని అన్నారు. ఐకేపీ కేంద్రాల్లోనే వడ్లు ముక్కి మొలకలొచ్చేస్తున్నాయని.. 60 రోజులైనా వడ్లు కొనలేదంటే ఇంతకంటే దారుణం ఉంటుందా అని మండిపడ్డారు. ఐకేపీ కేంద్రాల్లో రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూర్ గ్రామం ఐకేపీ సెంటర్‌లో తడిసి మొలకెత్తిన వడ్లను మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. రుతుపవనాలు వచ్చి దుక్కి దున్నాల్సిన రైతులు ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సి వస్తుందని అన్నారు. వడ్లు కొనే దిక్కు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంటాలైన తర్వాత మిల్లుల్లో రైతులతో బేరాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకొకసారి వచ్చే లారీల కోసం రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుందని.. చివరికి రైతులు దళారుల కాళ్లు పట్టుకునే దుస్థితి దాపురించింది అన్నారు.పంట పండించేందుకు కష్టపడ్డ రైతు.. వడ్లు అమ్ముకునేందుకు మరింత



కష్టపడుతున్నాడని జగదీశ్ రెడ్డి అన్నారు. అన్నిరంగాలతో పాటు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అన్యాయం చేసిందని ఆరోపించారు. ఐకేపీ కేంద్రాల్లో గింజలేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి కీలుబొమ్మ అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చంద్రబాబు ఆడించినట్లుగా రేవంత్ రెడ్డి ఆడుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నదులు మళ్లీ దోపిడీకి గురవుతున్నాయని అన్నారు. రేవంత్ కేసుల భయంతో ప్రధాని మోదీ కాళ్లు మొక్కే పనిలో ఉన్నాడని విమర్శించారు. మన సంపద ఆంధ్రకు దోచిపెట్టే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికే కృష్ణా నది దోపిడీ అయిపోయిందని.. బనకచర్లతో గోదావరి దోపిడీకి మరో కుట్ర జరుగుతుందని అన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి జలాలు దోపిడీ జరుగుతున్నా రేవంత్ రెడ్డి మొద్దు నిద్రపోతున్నాడని విమర్శించారు. బీజేపీ , టీడీపీ , కాంగ్రెస్ కలిసి తెలంగాణా నీటిని దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.కేసుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటే.. మంత్రులు చంద్రబాబుతో పైరవీలు చేయిస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మంత్రులు కమీషన్ల పనిలో ఉంటే.. చంద్రబాబు తెలంగాణ నీళ్లను దోచుకుంటున్నాడని ఆరోపించారు. కండ్ల ముందు తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. మన నీళ్లు మనకు వాడలేని నీచస్థితిలో ఇక్కడి మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉన్నారని విమర్శించారు. పాలన చేతగాకపోతే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని హితవుపలికారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలి బీఆర్ఎస్ నాయకుడు హనుమంతు నాయుడు

**జోగులాంబ గద్వాల :** కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఇందులో భాగంగా గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాస్ హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో హైదరాబాదులో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరేందుకు బయలు దేరారు.కాంగ్రెస్, బీజేపీలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు సుమారు వంద వాహనాల్లో హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌కు పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బాస్ హనుమంతునాయుడు



మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ (మరోసారి అధికారంలోకి రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని వెల్లడించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఉన్న అభిమానంతో గద్వాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా నిలిచాయన్నారు . ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని చెప్పారు. ఈ ర్యాలీలో నాయకులు గాజులపాడు రఘు, చక్రి, అంగడి బస్వ రాజ్, శ్రీరాములు, మోనేష్ తదితరులు పాల్గొన్నారు

## కేరళలో భారీ వర్షాలు 11 జిల్లాలకు రెడ్ అలర్ట్


**కేరళ** లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందుగానే కేరళను పలకరించడంతో అక్కడ వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. దాంతో వయనాడ్ లోని కొన్ని ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో కేరళ రాష్ట్రంలోని 11 జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది.మరోవైపు మహారాష్ట్ర రాజధాని ముంబైలో కూడా అదే పరిస్థితి నెలకొంది. సోమవారం ప్రజలను ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దాంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలు ప్రాంతాల్లో సబర్బన్ రైలు సర్వీసులపై ప్రభావం పడింది. అటు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎయిర్ఇండియా సహా



పలు ఎయిర్‌లైన్సు ట్రావెల్ అడ్వైజరీని జారీ చేశాయి.సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో వివరాలను పరిశీలించాలని సూచించాయి. దాదార్, మహిమ్, పరెల్, బాంద్రా, కాలాచౌకీతోపాటు ఇతర ప్రాంతాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అలాగే ఢిల్లీలో ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఢిల్లీ కంటోన్మెంట్, ధౌలా కువాన్, సుబ్రోతో పార్క్, నానక్ పురాలు నీట మునిగాయి. విమానాల రాకపోకలపై కూడా ప్రభావం పడింది. భారీ వానల కారణంగా తమిళనాడులోని ఊటీలో ఆదివారం ఒక బాలుడిపై చెట్టుపడటంతో ప్రాణాలు కోల్పోయాడు. కర్ణాటకలో బెళగావి జిల్లాలో గోడకూలి నిద్రలోనే మూడేళ్ల బాలిక మృతి చెందింది.

## ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.. కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డిమాండ్


**హైదరాబాద్** కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకులలో పండగ సాయన్న ముదిరాజ్, కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించు కుంటున్నామని అన్నారు. మన ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయని తెలిపారు. కృష్ణ స్వామి విగ్రహాలను హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రంలో నలుమూలల ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన చరిత్ర చాలా గొప్పదని.. బలహీన వర్గాల కోసం ఆయన గ్రంథాల్ని రచించారని.. ఆయన




ఆనాటి నిజాం కాలంలోనే గుర్తింపబడ్డారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ1956 తర్వాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని హరీశ్‌రావు తెలిపారు. ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకి వ్యతిరేకంగా పోరాటం చేశాడని తెలిపారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశాడని పేర్కొన్నారు. ఆ కాలంలో పండగ సాయన్న అంటేనే హడల్ అని అన్నారు. పండగ సాయన్న సమాజ శ్రేయస్సు కోసం పనిచేశాడని చెప్పారు.కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేవల్ కిషన్ జాతరను అధికారికంగా ప్రకటించి నిధులు విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వే వల్ల మన ముదిరాజ్ అధిక సంఖ్యలో ఉన్నారని తెలిసిందని అన్నారు. కేసీఆర్ హయాంలోనే మత్స్యకారులకు వాహనాలు పంపిణీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ధర్నా

**తుంగతుర్తి, మే 26 :** రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి మెయిన్ రోడ్ పై ధర్నా నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవినీతికి పాల్పడుతూ అనర్హులను ఎంపిక చేస్తున్నట్లు ఆరోపించారు. ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. అనంతరం ఎంపీడీఓ శేష్ కుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్



రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తడకమళ్ల రవికుమార్, గుడిపాటి వీరయ్య, గునిగంటి యాదగిరి, బొంకూరి మల్లేశ్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేశ్, తడకమళ్ల మల్లికార్జున్, కొల్లూరి మహేందర్, పులుసు ఉప్పలయ్య, అకారపు భాస్కర్, లాకావత్ దశరథ, గోపగాని వెంకన్న, ప్రసాద్, కొండగడుపుల నాగయ్య, షేక్ జానీ, సింహాద్రి, బెడదరాములు, పూన్య నాయక్, వీరన్న నాయక్, యాకో నాయక్, సోమేశ్, మధు పాల్గొన్నారు.

# సీజన్ ప్రారంభంలోనే కష్టాలు
## క్యూలైన్‌లో రైతుల పాసుబుక్కులు

**అందోల్, మే 27:** వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులకు విత్తనాల కష్టాలు మొదలయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో కనుమరుగైన పాసుబుక్కుల క్యూలైన్లు మళ్లీ ఇప్పుడు దర్శనమిస్తున్నాయి. సీజన్ ప్రారంభం కాకముందే ఇలాంటి కష్టాలు ఉంటే సీజన్ ప్రారంభమైన తర్వాత ఇంకెలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక పక్క వడ్లు వర్షానికి తడిసి రైస్ మిల్లర్లకు వెళ్లకముందే మొలకెత్తుతుండగా.. మరో పక్క జిలుగు విత్తనాల కొరతతో రైతులు పట్టా పాస్ పుస్తకాలు క్యూ లైన్‌లో పెట్టి బారులు తీరుతున్నారు.సంగారెడ్డి జిల్లా జోగిపేట వ్యవసాయ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం నుండి జిలుగు విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. విత్తనాల కొసం తమ పట్టా పాస్ బుక్‌లను క్యూ లైన్‌లో పెట్టి కార్యాలయం వద్ద గంటలకొద్ది వేచి ఉన్నారు. సోమవారం నుండి సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేస్తామని.. గత రెండు రోజుల నుంచి అధికారులు ప్రకటిస్తుండడంతో సోమవారం ఉదయం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కానీ కార్యాలయం వద్ద టోకెన్లు అందజేసేందుకు సరైన ఏర్పాటు లేకపోవడంతో



ఇలా పాస్‌బుక్కులను క్యూ లైన్ లో పెట్టారు. ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ.. జిలుగు విత్తనాలను అధికారులు ఎలాంటి సబ్సిడీ లేకుండా పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. గడిచిన సంవత్సరం ప్రభుత్వం జిలుగు విత్తనాలను ఒక బ్యాగ్‌కు రూ.1,140 ఉంటే ఈ సంవత్సరం రూ.2,137.50 రూపాయలకు పంపిణీ చేస్తున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు.అంతేకాకుండా ఒక ఎకరాకు ఒక బ్యాగు జిలుగు విత్తనాలను గత సంవత్సరం సబ్సిడీ కింద పంపిణి చేస్తే.. ఈ యేడు రెండున్నర ఎకరాలకు ఒక బ్యాగు మాత్రమే అధికారులు పంపిణీ చేస్తున్నారని రైతులు వాపోయారు.

# తెలంగాణలో అతిభారీ వర్షాలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

**హైదరాబాద్** తెలంగాణలో ఈ నెల 29 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని.. నైరుతి విస్తరణకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. మంగళవారం పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఇక సోమవారం వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో



ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ. కరీంనగర్ పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని చెప్పింది.గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలో అతి భారీ వర్షాలు పడుతాయని పేర్కొంటూ ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో సిద్దిపేట, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి.

# కేసీఆర్ చెప్పిందే నిజమైంది : మాజీ సర్పంచుల
## ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి

**రాజాపేట, మే 26 :** కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలనలో ఇచ్చిన హామీలు నీటి మూటలే అని తేలిపోయాయని మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజాపేట మండల జలసాధన సమితి అధ్యక్షుడు ఎర్రగోకుల జశ్వంత్ అన్నారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రూ.15 వేలకు బదులుగా రూ.12 వేలు ఇస్తామని రైతన్నకు వెన్నుపోటు పొడిచి రెండు పంటలకు అవి కూడా ఇవ్వకుండా ఎగనామం పెట్టిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్‌పై రాసి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. మాయ మాటలు చెప్పిన వారు ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్



ప్రభుత్వం చెప్తున్నప్పటికి ఇప్పటికి చాలా గ్రామాల్లో రుణమాఫీ కానివారు చాలా మంది ఉన్నట్లు తెలిపారు. అనవసరంగా కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయామని ఆ పార్టీ కార్యకర్తలే బాధపడుతున్నారన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా ఇప్పుడు వస్తలేదని, రెండుసార్లు ఎగనామం పెట్టినట్లు తెలిపారు. కేసీఆర్ కిట్టు వస్తలేదు, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ తులం బంగారం ఊసే లేదన్నారు.కేసీఆర్ చెప్పిందే నిజమైంది ఈ సారి ధాన్యం కొనుగోలులో సగానికి పైగా ధాన్యం దళారుల పాలైందన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ప్రభుత్వంపై నమ్మకం లేని రైతులు దళారులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకున్నట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో 24 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తే ఇప్పుడు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. కేసీఆర్ చెప్పినట్లు ఆశ పడితే గోస పడతాం అనే విషయం నిజమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతా కలిసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూడా మోసపోతే మరో మూడున్నర ఏండ్ల పాటు ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మరల నాగరాజు,ఎడ్లరామచంద్రారెడ్డి సిద్ధులులక్ష్మణ్‌నాయక్‌పాల్గొన్నారు.

# వారెవ్వా.. ఇదేమి చోద్యం..
## నడిరోడ్డుపై విద్యుత్ స్తంభమా?

**తాంసి :** ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం లోని కప్పర్ల గ్రామ శివారులో నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలోనే ఏర్పాటు చేసిన స్తంభం కారణంగా రాత్రి సమయంలో ప్రమాదాలు సంభవిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. చీకటిలో స్తంభం స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనాలకు ప్రమాదాలు (జరుగుతున్నాయని వాపోయారు ఇప్పటికే ప్రమాదాలు సంభవించాయని, ఇది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు



తక్షణ చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత దృష్ట్యా వీలైనంత త్వరగా స్తంభాన్ని పక్కకు తరలించాలని వాహనదారులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి : గడ్డం వెంకట్‌రెడ్డి

**నల్లగొండ, మే 26 :** వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, గత 3 సీజన్‌లుగా పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా డబ్బులను పూర్తిగా చెల్లించాలని, అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా కిసాన్ మోర్చ, నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠికి సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు తమ వ్యవసాయ భూముల్లో దుక్కులు దున్ని సిద్దంగా ఉన్నందున అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పటిష్టమైన విజిలెన్స్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం



పెండింగ్‌లో ఉన్న రెండు సీజన్ల రైతు భరోసా అందించడంతో పాటు, రుణమాఫీ చేయాలన్నారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యానికి వెంటనే క్వింటాల్‌కు రూ.500 చెల్లించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, కేరళ రాష్ట్ర ఇన్‌చార్జి గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పిండి పాపిరెడ్డి, పట్టణ(1) అధ్యక్షుడు గడ్డం మహేశ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి హనుమంతురెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుండ్ల సాయన్న, గుండా నవీన్ రెడ్డి మత్స్యశాఖ కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు బైరగోని రాజయ్య, బీజేపీ రాష్ట్ర ఫామ్ మెకానిజెన్సీల్ కన్వీనర్ డి.కోటేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసోజు యాదగిరిచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బేరు సత్తయ్య గౌడ్, బిపంగి జగ్జీవన్, మంగినపల్లి కిషన్, అక్కెనపల్లి బలరాం, తిక్కనబోయిన బంగారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి : గురజా రామచంద్రం

**మునుగోడు, మే 26 :** ఎన్నికల ముందు ఇచ్చినా హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం అన్నారు. ఈ నెల 29న మునుగోడు మండలం సింగారం గ్రామంలో జరిగే సీపీఐ మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కొంపెల్లి గ్రామంలో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్ట జీవులకు అండగా ఎర్రజెండా ఉంటుందన్నారు. ప్రభుత్వాలు మారిన పేదవాడి బతుకు మారలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను గ్రామాల వారీగా అధికారులు వివక్ష చూపకుండా అర్హులకే అందేలా కృషి చేయాలన్నారు.మహాసభలో మండలానికి సంబంధించిన సమస్యలపై పార్టీ నిర్ణయాలు తీసుకుని అమలు చేసే విధంగా ఈ మహాసభ కృషి చేస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగూరి నరసింహ, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు, మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునుతల రమేశ్, కొంపెల్లి గ్రామ శాఖ కార్యదర్శి వంకంటి వెంకటేశ్వరరావు, ముగుదాల యాదయ్య, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు డోకూరు మల్లారెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివయ్య పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ నేతల దౌర్జన్యం.. ఎమ్మెల్యే
## క్యాంపు కార్యాలయంపై దాడికి యత్నం

**సిరిసిల్ల:** సిరిసిల్లలో కాంగ్రెస్ నేతలు గుండాయిజానికి దిగారు. ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో ఏర్పాటు చేయకపోవడంపై బీఆర్ఎస్ నేతలు ఎక్కడికక్కడ నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో కేటీఆర్ ఫొటో ఏర్పాటు చేయకపోవడంతో ఇదేంటి అని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు దాడికి దిగిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈనెల 25న సిరిసిల్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలోనూ కేటీఆర్ ఫొటో ఏర్పాటు చేయలేదు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో నాయకులు అక్కడ చేరుకొని అధికారులను ప్రశ్నించేందుకు వెళు



తుండగా పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. దీంతో సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు.కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో సిరిసిల్లలోని ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడికి యత్నించారు. ప్రోటోకాల్ పాటించాలని అడిగితే క్యాంపు కార్యాలయంపైకి దాడికి వస్తారా అంటూ బీఆర్ఎస్ నాయకులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకోగా పోలీసులు చేసిన లాఠీచార్జ్ చేసి ఇరుపక్షాలను చెదరగొట్టారు. పోలీసుల లాఠీచార్జిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జంగం చక్రపాణితోపాటు పలువురు నాయకులు గాయపడ్డారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏక పక్షంగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ క్యాంపు కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులతో పాటు కాంగ్రెస్ నేతలను తంగలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# సీఎం ఇలాఖాలో తాగునీటి గోస.నాలుగు రోజులుగా
## ఇబ్బంది పడుతున్న పాత కొడంగల్ వాసులు

**కొడంగల్, మే 26:** సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్ మున్సిపల్ సమీపంలోని పాత కొడంగల్‌లో నాలుగు రోజులుగా తాగునీరు రాకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోవడంతో పొలాల్లోకి వెళ్లి బోరుబావుల వద్ద నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని చెప్పారు.నాలుగు రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పటికీ పట్టించుకునే నాథుడే కరవయ్యాడని పాత కొడంగల్‌వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. నీటి కోసం బోరుబావుల దగ్గరకు వెళ్తే.. పొలానికి నీళ్లు సరిపోవడం లేదని రైతులు చెబుతున్నారని అంటున్నారు. ఇలా తాగునీరు రానప్పు



డు అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడితే బాగుంటుందని సూచించారు. ఒకటి రెండు రోజులు తాగునీరు రావడం లేదంటే సర్దుకోవచ్చు కానీ.. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోతే ఎక్కడికి పోవాలని ప్రశ్నిస్తున్నారు. సీఎం ఇలాఖాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లు నీటి ఇబ్బంది అంటే ఏంటో తెలియలేదని.. ఇప్పటి పరిస్థితిని చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి గోస తీర్చాలని వేడుకుంటున్నారు.

# కొత్తగా భారత ఫోర్‌కాస్ట్ సిస్టమ్.. జాతికి అంకితం చేసిన కేంద్రమంత్రి.

**ఢిల్లీ** వాతావరణ ముందస్తు సమాచారం పక్కాగా చెప్పేలా అందుబాటులోకి మరో వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. భారత ఫోర్‌కాస్ట్ సిస్టమ్‌ని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ జాతికి అంకితం చేశారు. ముందస్తు సమాచారం మరింత ముందుగా తీసుకునే అవకాశం ఉండనున్నది. గతంలో ఆరు కిలోమీటర్ల దూరం అయితే.. ఇప్పుడు 12 కిలోమీటర్ల ముందుగానే తీసుకోవచ్చని ఐఎండీ పేర్కొంది. కొత్త వ్యవస్థ ద్వారా గ్రామాల వారీగా అంచనా ఇవ్వచ్చొని ఐఐటీఎం పుణే డైరెక్టర్ పేర్కొన్నారు. ఐదురోజులు ముందుగానే పక్కా సమాచారం ఇవ్వనున్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఈ ఏడాది ఎనిమిది రోజులు ముందుగానే రుతుపవనాలు వచ్చాయన్న ఐఎండీ డైరెక్టర్ మృతుంజయ్ మోహపాత్ర పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సారి సాధారణం కంటే వర్షాలు ఎక్కువగా పడుతాయన్న పేర్కొంది.




కొత్త గ్లోబల్ న్యూమరికల్ మోడల్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్‌ను అతివృష్టిని అంచనా వేయడంలో సహాయపడుతుందని అధికారులు తెలిపారు.కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ భారత్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్‌ను ఐదుగురు మహిళా శాస్త్రవేత్తలు రూపొందించారని పేర్కొన్నారు. ఇది భారతదేశం మహిళా ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతోందనడానికి సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు. ఇండియన్ మిటియరాలజికల్ డిపార్ట్‌మెంట్ దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాల్గవ స్థానానికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో విపత్తుల నివారణ ద్వారా, లాభాలను పెంచడం ద్వారా రూ.50వేల కోట్ల కంటే ఎక్కువ ప్రయోజనం కలిగిందన్నారు. పుణెకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ అభివృద్ధి చేసిన ఈ భారత్ ఫోర్కాస్ట్ సిస్టమ్ ప్రపంచంలోనే అత్యంత అధిక రిజల్యూషన్ (6 కిలోమీటర్లు) గల వాతావరణ మోడల్. ఇది చిన్న స్థాయి వాతావరణ లక్షణాలను మరింత ఖచ్చితంగా అంచనా వేయడానికి వాతావరణశాస్త్ర విభాగానికి సహాయపడనున్నది.

# ఈ కాయల గురించి మీకు తెలుసా..? ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి.. ఎందుకంటే..?

టొమాటోలను మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. ఏ కూర అయినా సరే టొమాటోలు లేనిదే పూర్తి కాదు. టొమాటోలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే టొమాటోల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో రామ ములక్కాయలు కూడా ఒకటి. ఇవి టొమాటోల మాదిరిగానే ఉంటాయి. కానీ పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. ఇవి కూడా టొమాటోల జాతికి చెందినవే. రామ ములక్కాయలు మనకు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా లభిస్తుంది. సూపర్ మార్కెట్లు లేదా రైతు బజార్లలోనూ కొన్ని చోట్ల ఈ కాయలను విక్రయిస్తుంటారు. అయితే టొమాటోలలాగే రామ ములక్కాయలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కళ్ల ఆరోగ్యానికి రామ ములక్కాయలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా ఈ కాయల్లో లైకోపీన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఈ కాయలు ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు.





మంగళవారం, మే 27, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# ఉజ్వల భవిష్యత్‌కు దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




**నల్లగొండ విద్యా విభాగం (రామగిరి), మే 26 :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు నల్లగొండ జిల్లా దేవరకొండలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కృషి చేస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటయ్య, సీనియర్ అధ్యాపకుడు లింగారెడ్డి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలకు దీటుగా విద్యాబోధన సాగిస్తున్నట్లు చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని పేర్కొంటూ సోమవారం దేవరకొండ, కొండమల్లేపల్లి, గుడిపల్లి మండలాల్లో బ్యానర్స్ కడుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు న్యాక్ %దీ% ంం గుర్తింపు ఉన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ తమ విద్యార్థులు తెలంగాణలోని వివిధ యూనివర్సిటీల్లో సీట్లు సాధిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఐసెట్ లో సైతం ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చూపుతున్నారని, ఇది తమ అధ్యాపకుల బోధనకు నిదర్శనం అన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులంతా ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ద్వారా అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌తో పాటు క్రీడలు ఇతర యాక్టివిటీస్ తమకళాశాలప్రత్యేకతలుగా వారు పేర్కొన్నారు.

# పుతిన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి.. నిజమేనా



**మాస్కో:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్(%ంఢ్రీఖంఅఎఅతీ ౯ాబ్అఅ%)పై హత్యాయత్నం జరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి జరిగినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గుంపులు గుంపులుగా వస్తున్న డ్రోన్ల మధ్యలో పుతిన్ హెలికాప్టర్ చిక్కుకున్నట్లు చెప్పారు. అయితే ఆ దాడి నిజమే అని ఎయిర్ డిఫెన్స్ డివిజన్ కమాండర్ యురీ దాస్కిన్ తెలిపారు.గత మంగళవారం కుర్స్క్ ప్రాంతంలో పుతిన్ పర్యటించారు. ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాల నుంచి ఆ ప్రాంతం విముక్తి పొందింది. ఈ నేపత్యంలో ఆ ప్రాంతాన్ని పుతిన్ విజిట్ చేశారు. తన పర్యటన సమయంలో గవర్నర్ అలెగ్జాండర్ కిన్షెటిన్‌ను కలివారు. అయితే ఆ సమయంలో ఉక్రెయిన్ డ్రోన్లు.. పుతిన్ హెలికాప్టర్‌ను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.ఛానల్ రష్యా 1కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. శత్రు దేశం డ్రోన్లతో దాడి చేసిందని, ఆ దాడి సమయంలో పుతిన్ తన హెలికాప్టర్‌లో ఉన్నారని, సమర్థవంతంగా తమ దళాలు ఆ డ్రోన్ దాడిని తిప్పికొట్టినట్లు కమాండర్ దాస్కిన్ తెలిపారు. కుర్స్క్ ప్రాంతంలో పుతిన్ పర్యటిస్తున్న సమయంలో.. అసాధారణ రీతిలో యూఏవీలను ఉక్రెయిన్ వదలింది. అయితే తమ దళాలు 46 యూఏవీలను కూల్చినట్లు రష్యా కమాండర్ పేర్కొన్నారు.డ్రోన్ల దాడి సయమంలో తమ వైమానిక రక్షణ దళాలు యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ కంబాట్ విన్యాసాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రెసిడెంట్ హెలికాప్టర్ క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శత్రు డ్రోన్లను తిప్పికొట్టామని, ఏరియల్ టార్గెట్లను పేల్చివేసినట్లు దాస్కిన్ తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సుమారు 764 ఉక్రెయిన్ డ్రోన్లను నేలకూల్చినట్లు రష్యా పేర్కొన్నది. శనివారం, ఆదివారం కూడా వందల సంఖ్యలో మానవరహిత వైమానిక వాహనాలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ దేశాల సహకారంతో రష్యాపై దాడులకు ఉక్రెయిన్ తెగిస్తున్నట్లు విదేశాంగ మంత్రి తెలిపారు.

# ఫోర్త్ సిటీ వైపే మెట్రో మొగ్గు.

**జన సంచారం లేని ప్రాంతానికే ప్రాధాన్యం**
**పనులు ముందుగా మొదలయ్యేది ఊహానగరి నుంచే..**
**భూసేకరణ చిక్కులు ఉండవని భావిస్తున్న యంత్రాంగం**
**ఎయిర్ పోర్టు-ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్ల మార్గం**



**సిటీబ్యూరో, :** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహా నగరి ఫోర్త్ సిటీపై ఉన్న ప్రేమం నిత్యం లక్షలాది మందికి ఆవాసమైన నార్త్ సిటీపై లేదని తేలిపోయింది. జనసంచారమే లేని ఫోర్త్ సిటీ ప్రాంతంలో పనులు చేపట్టేందుకే చూపుతున్న ప్రాధాన్యత.. నార్త్ సిటీపై లేకపోవడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ఫేజ్-2లో నగరంలో మెట్రో విస్తరిస్తూ ఫోర్త్ సిటీకి కూడా డీపీఆర్‌పై ప్రకటన చేయగా, నార్త్ సిటీ జనాలు మాత్రం తమ ప్రాంతానికి మెట్రో ఎప్పుడంటూ ప్రశ్నిస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.భూసేకరణ సులభం ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ వరకు నిర్మించనున్న 40 కిలోమీటర్ల మెట్రో మార్గానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తున్నది. ఈ ప్రాంతంలో భూసేకరణకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని భావిస్తున్నది. ఇప్పటివరకు ప్రాథమిక నివేదిక ప్రకారం.. నార్త్ సిటీ కంటే వేగంగా ఫోర్త్ సిటీలో భూసేకరణ పూర్తవుతుందని మెట్రో వర్గాలు భావిస్తున్నాయి. అందుకే ఎట్ గ్రౌండ్ విధానంలో డెవలప్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధమైనట్లు తెలిసింది.ఓ వైపు గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూసేకరణ జరుగుతున్న నేపథ్యంలో ఆ భూముల్లోనే మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారు. కానీ నార్త్ సిటీలో హెచ్ఎండీఏ ప్రకటించిన ఎలివేటెడ్ కారిడార్ కు భూసేకరణకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తొలుత రెండు మార్గాల్లోనూ ఎలివేటెడ్ కారిడార్‌లో మెట్రో ఉంటుందని భావించినా ఒక మార్గంలో సాధ్యం కాని నేపథ్యంలో%ౌ% ఎలివేటెడ్, మెట్రో ప్రాజెక్టులను వేర్వేరుగా చేపట్టే అవకాశం కూడా ఉందని తెలిసింది.డీపీఆర్ సిద్ధం చేసి..సీఎం రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు ఊహానగరికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది. ఈ ప్రాంతానికి జనసంచారమే లేకపోయినా కూడా ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు మొగ్గుచూపుతున్నది. 30 లక్షల మంది నివాసితులు, 5-6 లక్షల మంది నిత్యం రాకపోకలు సాగించే నార్త్ సిటీ కంటే ఫోర్త్ సిటీలో మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నది. ప్రస్తుతం నార్త్ సిటీ, ఫోర్త్ సిటీకి డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదించాల్సి ఉంది.

# గుండ్లోరిగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారుల వెనకడుగు



**మునుగోడు, మే 26 :** నిరుపేదలకు సొంతింటి కలను సాకరం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. అందులో భాగంగా మునుగోడు మండలంలో గుండ్లోరిగూడెం గ్రామం ఎంపికైంది. ఈ గ్రామంలో 17 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. కాగా నేటికి ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఊపందుకోలేదు. చేతిలో చిల్లి గవ్వలేని నిరుపేద లబ్ధిదారులు ముగ్గు పోసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఆరా తీయగా గృహ విస్తీర్ణం 600 చదరవు అడుగులకు పరిమితం చేయడం కూడా ఈ పథకం ప్రగతికి ప్రతిబంధకం అవుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి తోడు సిమెంట్, ఇసుక, స్టీలు వంటి వాటి ధరలు భారీగా పెరగడంతో లబ్ధిదారులు పనులను ప్రారంభించడంలో వెనకడుగు వేస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం ఎంపీడీఓ విజయ్‌భాస్కర్ తన సిబ్బందితో గుండ్లోరిగూడెం గ్రామాన్ని సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించగా కేవలం ఐదుగురు లబ్ధిదారులు మాత్రమే ముగ్గుపోసి బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మించారు. దీంతో ఎంపీడీఓ మిగితా లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి వాళ్లకు అవగాహన కల్పించారు. బేస్‌మెంట్ లెవల్ రూ.1 లక్ష, స్లాబ్ రూ.1లక్ష, గోడల నిర్మాణానికి రూ.2 లక్షలు, ప్లాస్టింగ్ కు రూ.1 లక్ష ప్రభుత్వం చెల్లిస్తుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపరాణి, గ్రామ కార్యదర్శి పుష్ప, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితబంధు తీసుకున్నవాళ్లు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు కాదా.. కొప్పుల ఈశ్వర్ ధ్వజం



**హైదరాబాద్** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ఆరు ప్రధాన గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తొలి ఏడాదిలో 4.16 లక్షల ఇండ్లు ఇస్తానని చెప్పి, ఇచ్చింది అంతంత మాత్రమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 95,235 ఇండ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 57,141 ఇండ్లు అర్బన్ ప్రాంతాల్లో 38,094 ఇండ్ల మంజూరు అని చెప్పిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన మొత్తం 77.18 లక్షల దరఖాస్తులు అయితే, అందులో 36.03 లక్షల మందిని మాత్రమే ప్రభుత్వం అర్హులుగా ప్రకటించిందని, మిగిలిన 41.15 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు కాదా అని ఆయన ప్రశ్నించారు. దళితబంధు తీసుకున్న వారు ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు కాదా అని నిలదీశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న పేదవారు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో వారికి ఇష్టమొచ్చినట్లు ఇల్లు నిర్మించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని కొప్పుల ఈశ్వర్ గుర్తుచేశారు. కానీ 600 చదరపు అడుగుల స్థలం మించి నిర్మాణం చేపట్టిన వారు పేదలు కాదని, వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తించదని చెల్లింపులను నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది, త్వరగా పాత ఇంటిని కూల్చేయండి" అంటూ హడావిడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తీరా లబ్ధిదారులు తమ ఇండ్లను కూల్చేసిన తరువాత, "మీ పేర్లు జాబితాలో లేవు" అంటూ నయవంచన చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను నమ్మి ఉన్న ఇల్లు కూల్చుకుంటే.. చివరికి నట్టేట ముంచిందంటూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కాంగ్రెస్ రంగులు వేసి ఇందిరమ్మ ఇళ్ల పేరు చెబుతూ అధికారులు పంపిణీ చేస్తున్నారని అన్నారు.


ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో భారీ అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తున్నారని, అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి లేదా ఇందిరమ్మ కమిటీలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, డబ్బులు ఇచ్చినోళ్లే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక అవుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి మండలంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని సోషల్ మీడియా గ్రూపుల లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఊరూరా అర్హుల జాబితాలపై నిరసనలు కాంగ్రెస్ నేతలపై ప్రజల ఆగ్రహం వెల్లగక్కుతున్నారని.. కొంత మంది ఏకంగా ఆత్మహత్యకు యత్నించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పారదర్శకంగా డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇస్తే పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని బద్నాం చేశారని కొప్పుల ఈశ్వర్ అన్నారు.

# తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు



తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని వెల్లడించింది. అంచనా వేసిన సమయానికి కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చాయని తెలిపింది. ఏపీలోని నెల్లూరు కావాలి, తెలంగాణలోని మహబూబ్‌నగర్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని.. మరో రెండురోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది.సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. కానీ, ఈ చాలాముందస్తుగానే ప్రవేశించాయి. తెలంగాణలో ఈ ఏడాది భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. గతవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణకేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, ఎల్లో జారీ చేసింది.

# మణికొండలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**మణికొండ, మే 26 :** హైదరాబాద్ మణికొండ మున్సిపాలిటీలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలకు దిగారు. సోమవారం నాడు అక్రమ కట్టడాలను కూల్చివేశారు.గత కొన్నాళ్లుగా మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్, పంచవటి కాలనీ, గో గ్రీన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, నెక్నాంపూర్, పుప్పాలగూడ తదితర ప్రాంతాలలో నిబంధనలను అతిక్రమించి పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. కాగా ఇటీవల స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి సంతోశ్ సింగ్ నేతృత్వంలో గో గ్రీన్ కాలనీలో వెలసిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. సోమవారం పంచవటి కాలనీలోని రామారావు అనే బిల్డర్ కు చెందిన ఓ నిర్మాణం సెల్లారు తో కలిసి నాలుగు అంతస్తులకు అనుమతి పొంది.. అదనంగా రెండు అంతస్తుల నిర్మాణం చేపట్టడంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ సిబ్బందితో కలిసి కూల్చివేతలను చేపట్టారు.అనుమతి లేకుండా నిర్మించిన రెండో అంతస్తులోని స్లాబ్‌లను తొలగించి సదరు బిల్డర్‌పై పోలీసు కేసు నమోదు చేస్తామని టౌన్ ప్లానింగ్ అధికారి తోశ్ సింగ్ తెలిపారు. మున్సిపాలిటీలో పరిధిలో పలుచోట్ల నిబంధనలను అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారిని గుర్తించి ఇప్పటికే నోటీసులు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే పోలీసు బందోబస్తు తో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు చెప్పారు.

# మైనింగ్ ఇంజనీరింగ్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కుర్మ అక్షయ ను అభినంధించిన మంత్రి, కలెక్టర్




**రామగిరి మే 26:** ఉన్నత విద్యా మండలి ప్రకటించిన ఈసెట్ 2025 ఫలితాల్లో మైనింగ్ విభాగంలో రాష్ట స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన కుర్మ అక్షయను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కలెక్టర్ శ్రీ కోయ హర్ష, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని కష్టపడి చదవాలని సూచించారు.ఉన్నత విద్య చదివేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామఇచ్చారు. కురుమ అనిల్ కుమార్ ఒక సాధారణ మేస్త్రి కుటుంబానికి చెందిన తమ బిడ్డను ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్దుతూ, రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించేటట్లు చేయడం గ్రామానికి, మండలానికి, జిల్లాకి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని అభినందించారు. భవిష్యత్తులో అక్షయ ఉన్నత శిఖరాలను అధిరోహించి, గ్రామానికి, జిల్లాకి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చెత్త సమస్యలను పరిష్కరించేందుకు ప్రీ మాన్సూన్ స్పెషల్ డ్రైవ్: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**బంజారాహిల్స్, మే 26:** బస్తీలు, కాలనీల్లో చెత్త సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎన్‌బీటీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను మేయర్ ప్రకటించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా బంజారాహిల్స్ వార్డులోని అన్ని బస్తీలు, కాలనీల్లో14 మంది సభ్యులతో కూడిన బృందాలు పర్యటించి చెత్తకుప్పలు తొలగించడం, నిర్మాణ వ్యర్థాలను తొలగించేలా అవగాహన కల్పించడం, దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారని అన్నారు.శానిటేషన్ విషయంలో ఫిర్యాదులు లేకుండా ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు జరిగేలా చూస్తామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. ఇండ్లలోని చెత్తను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వకుండా రోడ్లపై పారవేయడమే అత్యంత ప్రధానమైన సమస్యగా మారిందని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. శానిటేషన్ అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యం ద్వారానే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా జలమండలి జీఎం హరిశంకర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసేందుకు జలమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని అన్నారు. దీనిలో భాగంగా మ్యాన్‌హోళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మ్యాన్‌హోళ్ల మూతలను తొలగించవద్దని కోరారు. వారంరోజుల్లో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తిచేస్తామని చెప్పారు. సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏజెన్సీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఏసీబీ వలలో ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్



**ఖమ్మం రూరల్, మే 26 :** ఖమ్మం రూరల్ మండలం సబ్ రిజిస్టార్ అరుణ సోమవారం ఏసీబీ అధికారులకు చిక్కింది. ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి తన కొడుకు పేరు మీద సొంత భూమిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించేందుకు గాను కొద్ది రోజుల క్రితం సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని సంప్రదించాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చాలానా తీశాడు. అయితే గిఫ్ట్ రిజిస్ట్రేషన్ కు చేసినందుకు సబ్ రిజిస్టార్ రూ.50 వేలు డిమాండ్ చేసి రూ.30 వేలకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయాన్ని బాధితులు ఏసీబీ అధికారులకు తెలిపారు.సబ్ రిజిస్టార్ ఆదేశంతో సోమవారం ఉదయం డాక్యుమెంటరీ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్ కార్యాలయంలో బాధితుడు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు చట్ట ప్రకారం చేయాల్సిన పనికి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను ఆశ్రయించాలని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటామని, టోల్ ఫ్రీ నంబర్1064కుకాల్‌చేసిసంప్రదించవచ్చన్నారు.

## తెలంగాణ సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ కుడా చైర్మన్



**హనుమకొండ:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) కె. రామకృష్ణారావు వరంగల్ పర్యటనలో భాగంగా నిట్ వరంగల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో వరంగల్ నగర అభివృద్ధిపై పలు విషయాలు చర్చకు వచ్చాయి. పట్టణ ప్రగతికి సంబంధించి ప్రభుత్వంతో సమన్వయం ఎలా మెరుగుపరచాలో అనే దానిపై ఇద్దరూ అభిప్రాయాలు పొందుపర్చుకున్నారు. చిరస్మరణీయమైన ఈ సమావేశాన్ని గుర్తుంచుకునే విధంగా, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సీఎస్ కి శుభాకాంక్షలతో పాటు జ్ఞాపికను బహుమతిగా అందజేశారు.

## చల్లగా చూడు రాజన్నా!...వేములవాడలో సోమవారం భక్తుల రద్దీ..





**వేములవాడ:** వేములవాడలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వారం మొదటి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనార్థం వచ్చారు. ఆలయ అధికారులు ధర్మ దర్శనం ద్వారా భక్తులు అంతరాయంలేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించారు. భక్తులు కోడె మొక్కులు తీర్చడంతో పాటు తలనీలాలు సమర్పిస్తూ స్వామివారిని అర్చించి, భక్తిశ్రద్ధలతో సేవలో తరించారు. "చల్లగా చూడు రాజన్నా!" అంటూ భక్తుల ప్రార్థనలు ఆలయ ప్రాంగణాన్ని మార్మోగింపజేశాయి. భక్తుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ విధంగా సోమవారం వేములవాడ ఆలయం భక్తులతో కళకళలాడింది. దాదాపు 60 వేల మంది భక్తులు స్వామివారి దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు

## ఎలార్తి గ్రామం లో శుభ్రత కార్యక్రమం చేపట్టిన గ్రామ సర్పంచ్



**కర్నూలు 26:**ఎల్లార్తి గ్రామం గ్రామ సర్పంచ్ కురువ చామండిశ్వరి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ గ్రామం లో బస్ స్టాండ్ నుంచి కామన్ దగ్గర వరుకు వర్షం కు పేరుకోపోయన మట్టి జెసిబి తో క్లిన్ చేపించి గ్రామం లో ఎక్కడ కూడ చెత్త చెదారం లేకుండా ఉండాలి గ్రామం లో ప్రతి ఇంటి దగ్గర అందరూ క్లిన్ పెట్టుకోవాలి అదేవిదంగా ప్రజలు వర్షం కాలం లో ఉరుములు మెరుపులు ఎక్కవగా పడుతున్నాయి పొలం లో చెట్టు దగ్గర ఉండకూడదు అన్నారు

## కలెక్టర్ తో కలిసి ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి





**తాడిపత్రి :26** అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ఆధ్వర్యంలో తాడిపత్రి మున్సిపల్ ఆఫీస్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యల పై 200 పైగా అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించామని గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రీసర్వేల కారణంగా గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఆర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్



**కర్నూలు 26:**కలెక్టరేట్ సునయన ఆడ ిటోరియంలో "ప్రజా సమస్య ల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య గారు

## ఆదోని పట్టణం, గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పట్టించుకోని అధికారులు



**ఆదోని : 26:**ఆదోని పట్టణంలో వీధి వీధినా వాడ వాడలో బెల్ట్ షాపులు నిర్వహి స్తున్నారని అధికారులు పట్టించుకోలేదని బెల్ట్ షాపులపై, కర్ణాటక మద్యం విక్రయిస్తు కాలనీలలో ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిఐ సైదులు కి వినతిపత్రం ఇచ్చిన డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్, నాయకులు వెంకటేష్, మోహన్ తదితరులు

# ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు

## :: రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### మొత్తం 182 దరఖాస్తుల రాక
### పోత్గల్ వాసి వైద్యానికి రూ. రెండు లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం అందించిన కలెక్టర్





**వేములవాడ:**ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.మొత్తం 182 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 36, ఎస్డీసీకి 12, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్కు తొమ్మిది చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 6, జిల్లా ఉపాధి కల్పన అధికారి, నీటి పారుదల శాఖ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారికి 4, వ్యవసాయ శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారి, ఏడీ టెక్స్టైల్స్, సబ్ రిజిస్టర్, ఏడీ ఎస్ఎల్ఏ కు రెండు చొప్పున తదితర శాఖలకు దరఖాస్తులు వచ్చాయి. వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ హూజి ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహానాడు కోసం భారీగా టీడీపీ నాయకులు బయలు దేరాలి



**కర్నూలు 26:**ఈరోజు మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్లూరు అర్బన్ వార్డ్ 16 వార్డ్ ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జిలు,కల్లూరు,ఓర్వకల్లు, గడివేముల, 4మండలాల అధ్యక్షులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి గారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 27,28, 29 వ తేదీలలో కడపగడపలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని గౌరు దంపతులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారు,మహానాడు నియోజకవర్గ అబ్జర్వర్స్ పొలం రెడ్డి దినేష్ రెడ్డి గారు,నియోజవకర్గ అబ్జర్వర్ అదేన్న గారు,అర్బన్ వార్డ్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు,నాలుగు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి
### 21వ వార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కర్నూలు జిల్లా 26:**నగర పరిధిలో నూతన కాలనీలు అధికంగా ఉండే కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. సోమవారం 21వ వార్డు ఎన్జీవో కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ–2 నందు రూ.48.32 లక్షలతో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు అడిగిన వెంటనే రూ.50 కోట్లు కేటాయించి, కర్నూలుపై తనకున్న ప్రేమను ముఖ్యమంత్రి చంద్రబాబు చూపారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ.. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రత్యేక దృష్టి సారించామని, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని వెల్లడించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా, నిర్దిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు కమిషనర్ వెల్లడించారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు

## రుద్రంపేట పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలి :సిపిఎం





**అనంతపురం :26:** పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు రుద్రంపేట పంచాయతీలోని పలు సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో అనంతపురం సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ రుద్రంపేట పంచాయతీ లో గత కొన్నేళ్లుగా పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.పంచాయతీ లో ఉన్న కాలనీలలో ప్రజలకు త్రాగడానికి సాయిబాబా వాటర్ ఇవ్వాలని, పి వి కె కె కాలేజ్ వెనకవైపు ఉన్న హాస్టల్లో నుంచి డ్రైనేజీ వాటర్ మొత్తం ఓపెన్ గా ఉండడం చేత పక్కనే ఆనుకొని ఉన్న చుట్టుపక్క ఇళ్ళని వాసన చుట్టుముట్టి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాగే చైతన్య కాలనీకి వెళ్లడానికి ప్రధాన రోడ్డు ఏర్పాటు చేయాలని, విమల ఫారుక్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న సైడ్ కాలువలో చికెన్ డస్ట్ అంత వేయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తుందని దాంతో అటుగా వెళ్లే ప్రయాణికులంతా ఇబ్బంది పడుతున్నారు వెంటనే కాల్వలు క్లీన్ చేయాలని కోరారు. అజయ్ ఘోష్ కాలనీలో పోలేరమ్మ గుడి దగ్గర కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఈ కాలనీలో ప్రజలకు అర్ధ గంట మాత్రమే కులం ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు మంచినీటి సమస్య గురించి అడిగిన పట్టించుకోవడంలేదని విమర్శించారు.రుద్రంపేట పంచాయతీ సెక్రెటరీ హిదయతుల్లాకు వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు.అధికారి మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు రుద్రంపేట పంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పంచాయతీ ఆఫీస్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ఇర్ఫాన్, లతీఫ్, రుద్రంపేట పంచాయతీ సిపిఎం పార్టీ నాయకులు షేక్ అజాం భాష, ఆదినారాయణ, కృష్ణవేణి, గఫూర్, వులిగప్ప, ఆది, నల్లప్ప అక్కులప్ప, నారాయణస్వామి, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలి..!

### జగనన్న స్ఫూర్తితో మనం పోరాటాలు సాగించాలి
### -సంస్థాగతంగా పార్టీని బలపరచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయండి
### -తిరుపతి రూరల్ మండల పంచాయతీ పార్టీ అధ్యక్షులకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచన





**తుమ్మలగుంట:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పంచా యతీ పార్టీ అధ్యక్షులు పనిచేయాలని చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పంచాయతీలకు పార్టీ అధ్యక్షులుగా కొత్తగా నియమితులైన వారితో సోమవారం తుమ్మలగుంటలో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మునీశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసుకున్న ఈ సమావేశంకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇకపై గ్రామ పంచాయతీ అధ్యక్షులకు పార్టీ కార్యక్రమాల్లో అత్యంత ప్రాధా న్యత కలిగించేలా చూస్తామన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీ కార్యక్రమాలు జరిగేలా చూడాలని, మండలం స్థాయిలో జరిగే పెద్ద కార్యక్రమాలకు గ్రామ పంచాయతీల నుంచి అధ్యక్షులు అందరూ హాజరు కావాలన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీల నియామకం మొదలు పెట్టి రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటుతో ఆ ప్రక్రియను ముగించాలని పార్టీ అధినేత జగనన్న నిర్ణయించడం పార్టీ పురోభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీని బలపరిచేలా కష్ట పడాలని, పార్టీ ప్రతి పక్షంలో ఉన్నపుడు అండగా నిలబడ్డ ఏ ఒక్కరికీ అధికారం వచ్చాక అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. పంచాయతీలో ఒక కార్యకర్తకు కష్టం వస్తే మండలంలో ఉన్న పార్టీ నేతలు అందరూ ఏకం కావాలని, అక్కడ జరిగే అన్యాయాన్ని ఎదురించడానికి ఐక్యతతో గట్టిగా నిలబడలన్నారు. అప్పుడే పోలీసులు, అధికారులు చట్టాన్ని అతిక్రమించి పని చేయడానికి ఆలోచన చేస్తారన్న విషయం అందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. గ్రామాలల్లో పార్టీ కార్యకర్తల మధ్య ఏదేనీ విద్వేషాలు ఉన్నట్లయితే వాటిని పూర్తిగా పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి అందరూ ఏకతాటిపైకి రావాల న్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి, ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు హాజరయ్యారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫోటోకాల్ రగడ

### ఉద్రిక్త పరిస్థితుల్లో లాఠీ చార్జి .... ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**వేములవాడ:**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రోటోకాల్ రగడ సోమవారం జరిగింది సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ తల్లి ఫోటోలను పెట్టకుండా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటో పెట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం ఆందోళనకు దిగి కార్యాలయ ముట్టడికి సిద్ధం కాగా బిఆర్ ఎస్ బిపార్టీ నాయకులు అడ్డుకునేందుకు దిగిరాగా ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళన కార్యక్రమాన్ని అదుపులు చేసేందుకు పోలీసులు లాఠీ చార్జి చేయించారు. ఆందోళనను విరమింపే సమయంలో సిరిసిల్ల పట్టణ సిఐ కె కృష్ణ చీకేటువేలుకి స్వల్ప గాయం జరిగింది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రారంభించే సమయంలో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ఫోటోను పెట్టకపోవడంతో ఆందోళన కార్యక్రమానికి సిద్ధం కాగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ లకు తరలించారు. గతంలో బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రారంభించే సమయంలో కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఫ్లెక్సీలో ఫోటో పెట్టకపోవడంతో పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగుతున్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే కార్యక్రమాలకు అధికారులు ప్రోటోకాల్ పాటించాలని, పాటిస్తే ఆందోళన కార్యక్రమాలు జరగవని ప్రజలు అంటున్నారు.

# ఎంపీ నిధులతో కరీంపేటలో బోరు బావి



**శంకరపట్నం/మే 26** శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో తాగునీటి అవసరాల కోసం ఎంపి నిధుల నుండి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోరుబావి వేయించినట్లు బిజేపి శక్తి కేంద్రం ఇంచార్జి రాసమల్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రజా అవసరాల నిమిత్తం కోరగానే స్పందించిన మంత్రికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. బిజెపి మండలాధ్యక్షుడు ఎనుగుల అనీల్ కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటీసి గాండ్ల తిరుపతి, మాజి కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజాపాషా,మాజి వార్డు సభ్యులు చింతం రాజేశం,బిజెపి నాయకులు గోపి శ్రీనివాస్,బైరి రాజు, అడెపు శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం నాయకులు మెరుగు శ్రీనివాస్,బొజ్జ రాజయ్య, బొజ్జ బిక్షపతి,మేరుగు తిరుపతి,మేరుగు సురేష్, బొజ్జ స్వామి,లింగస్వామి, అనీల్,శంకర్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం మండల కమిటీ మండల స్థాయి సమావేశం

## ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్



**శంకరపట్నం/మే 26** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం నేడు శంకరపట్నం మండల కేంద్రంలో,మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కింద మండల స్థాయి కమిటీ సమావేశం నేడు నిర్వహించనున్నట్లు, సోమవారం ఒక ప్రకటనలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు."ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు,బ్యాంకు అధికారులు,ఈ సమావేశానికి హాజరై,రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసిన అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

# చోరీ ఇన్ ఎంఎంటీఎస్



ఉదయం ఉప్మా తింటూ.. టీవీ చూస్తున్నది కోమలి. తనకు నా అన్నవాళ్లు ఎవరూ లేరు. ఓ పిజ్జా సెంటర్‌లో పనిచేస్తూ చిన్న గదిలో ఒంటరిగా అద్దెకు ఉంటున్నది. పిజ్జా సెంటర్‌కు వచ్చే కొందరిని చూసినప్పుడల్లా.. వారిలా పోష్ లైఫ్ గడపాలని ఆమెకు ఎంతో కోరికగా ఉండేది. అయితే, తనకు వచ్చే అత్తెసరు జీతానికి అది సాధ్యం కాదని ఆమెకు తెలుసు. ఈ ఆలోచనతోనే ఉప్మా తింటుండగా డోర్ బెల్ మోగింది.కోమలి వెళ్లి తలుపు తెరిచింది. డోర్ తీయగానే ఎదురుగా ఇన్‌స్పెక్టర్ రుద్ర అండ్ టీమ్. 'ఎవరు మీరు?' అని ప్రశ్నించింది కోమలి. 'లోపలికి రావొచ్చా?' అని అడిగిన రుద్రతో రమ్మనంటూ సైగ చేస్తూ పక్కకు జరిగింది. పేరేంటని రుద్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఆమె.. అక్కడ తాను ఒక్కదాన్నే ఉంటున్నట్టు, పనిచేసే చోటు ఇలా అన్నీ చెప్పింది. హెడ్ కానిస్టేబుల్ రామస్వామి వివరాలు నోట్ చేసుకొంటున్నాడు. కాసేపయ్యాక.. 'సార్.. మీరు అడిగిన వివరాలు అన్నీ చెప్పాను. ఇంతకూ మీరు ఎందుకు వచ్చినట్టు? ఇప్పటికైనా చెప్తారా?' ప్రశ్నార్థకంగా అడిగింది కోమలి.'చెప్తాం.. కోమలి గారూ' అంటూ ఓసారి గదిని నిశితంగా పరిశీలించిన రుద్ర చెప్పడం మొదలుపెట్టాడు. 'కోమలి గారూ.. నిన్న సాయంత్రం మాదాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చే ఎంఎంటీఎస్ రైలులో ఓ దొంగతనం జరిగింది. ఓ డబ్బు ఏండ్ల ముసలావిడ ఒంటి మీద ఉన్న బంగారాన్ని ఎవరో అపహరించారు. జేమ్స్ స్ట్రీట్ స్టేషన్ ప్రాంతంలో ఇది జరిగినట్టు మా దర్యాప్తులో ప్రాథమికంగా తెలిసింది' అంటూ చెప్తున్న రుద్ర మాటలకు అడ్డుపడ్డ కోమలి.. 'ఇదంతా నాకు ఎందుకు చెప్తున్నారు?' అంటూ ఎదురు ప్రశ్నించింది.'మేడమ్.. సారు అదే చెప్పబోతున్నారు. కాస్త ఓపిగ్గా వినండి' అంటూ కసురుకొంటున్న రామస్వామిని వారించాడు రుద్ర. మళ్లీ మాట్లాడుతూ 'దొంగతనం జరిగినట్టు భావిస్తున్న జేమ్స్ స్ట్రీట్ స్టేషన్‌లో అదే సమయంలో రైలు నుంచి మీరు దిగారు. దీంతో దొంగతనం గురించి..' అంటూ రుద్ర పూర్తిచేసే లోపే.. 'ఓహెూ.. ఆ దొంగతనం నేనే చేశాననా? మీకు అనుమానం? అంతేలేండి. పేద వాళ్లంటే అందరికీ చులకనే. ఏ తప్పు జరిగినా ముందుగా బలయ్యేది మాలాంటి వాళ్లమే కదా' అంటూ ఉక్రోశంతో ఉడికిపోయింది.ఆమె మాటలకు రుద్ర అడ్డుపడుతూ.. 'కోమలి గారూ.. ఆ పెద్దావిడ ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ఆ కంపార్ట్‌మెంట్‌లో మీరు, మరో వ్యక్తి కూడా ఉన్నట్టు తెలిసింది. ఒకవేళ, మీరు ఏ తప్పూ చేయకుంటే, ఆ మరో వ్యక్తి ఈ పని చేసి ఉండొచ్చు కదా' అని సర్దిచెప్పబోయాడు. 'మరైతే, ఆ మరో వ్యక్తినే విచారించండి' అంటూ కరుగ్గా అంది కోమలి. 'ముఖానికి మొత్తం మఫ్లర్ కట్టుకోవడంతో ఆ వ్యక్తిని ఆ ముసలావిడ చూడలేదట. కేవలం మిమ్మల్నే చూసిందట. ఆ తర్వాత తాను స్పృహ కోల్పోయినట్టు చెప్పింది' అంటూ రుద్ర చెప్పాడు. 'అవును సార్. మీరు చెప్తుంటే నాకు గుర్తొస్తున్నది. ఓ వ్యక్తి నాతోపాటే నెక్లెస్ రోడ్డు స్టేషన్‌లో రైలు ఎక్కాడు. కాసేపటికి ఓ ముసలావిడతో మాట కలిపాడు. ఆ తర్వాత ఆమె నిద్రలోకి జారుకొంది' అంటూ కోమలి చెప్పింది. 'ఆ తర్వాత?' అంటూ ఆత్రుతగా ప్రశ్నించాడు రుద్ర.'అప్పుడే నాకు ఫోన్ వచ్చింది. మాట్లాడి అటువైపు చూసేలోపు ఆ వ్యక్తి రైలులో టాయ్‌లెట్‌కు అని వెళ్లాడు. హా.. వెళ్తూ వెళ్తూ ఓ బ్యాగ్‌ను, ఓ కర్చీఫ్‌లో ఏదో సామానులాంటివి కూడా తీసుకెళ్లాడు. బహూశా అతనే ఆ దొంగతనం చేసి ఉండొచ్చు' అని కోమలి అంది. 'ఆ తర్వాత?' అన్నాడు రామస్వామి. 'ఏంటండీ? నాకు తెలిసిన విషయం చెప్పాను. నన్ను దొంగగా చూడటం మానండి. ఆ వ్యక్తి టాయ్‌లెట్‌కు వెళ్లగానే.. కాసేపటికే జేమ్స్ స్ట్రీట్ స్టేషన్ వచ్చింది. నేను రైలు దిగేసి వచ్చేశా. కావాలంటే సీసీటీవీ ఫుటేజీ చూడండి' అంటూ కటువుగా బదులిచ్చింది కోమలి. 'రైలు దిగేటప్పుడు.. మీరు ఓ పెద్ద బ్యాగ్ తీసుకెళ్తున్నట్టున్నారు. అందులో అవసరమైన పర్సనల్ థింగ్స్, దుస్తులు ఇలా ఎన్నో ఉంటాయ్. బ్యాగ్ తీసుకెళ్లినంత మాత్రాన.. సార్.. నిన్న అదే మీ ఉద్దేశం. అసలు ఏం జరుగుతున్నది? ఎవడో బంగారం ఎత్తుకెళ్తే, మా ఇంటికి రావడమేంటి? గోల్డ్ కమిషన్‌లో మీపై ఫిర్యాదు చేస్తా?' అంటూ కోమలి ఊగిపోయింది.ఆ మాటలేం చూశారా?' కోమలికి చూపించాడు రుద్ర. అలాగే, అక్కడే ఉన్న ఫ్యాన్‌ను ఆన్ చేశాడు. అది ఆన్ కాలేదు. ఒక్కసారిగా కోమలి వైపునకు చూడగానే.. 'సార్.. ఏదో సరదా లైఫ్‌కు ఆశపడి ఆ ముసలావిడ నగలను నేనే దొంగతనం చేశా. లూజ్ ఫిట్టింగ్ ఉండటంతో పోతూపోతూ ఈ ఫ్యాన్‌ను కూడా నేనే ఊడబీక్కొని వచ్చా' అంటూ ఒప్పేసుకొంది కోమలి. నిజం ఒప్పుకొన్న కోమలితో రామస్వామి సంతకం తీసుకొంటుండగా.. రుద్ర మొబైల్ రింగ్ అయ్యింది. నగలు పోగొట్టుకొన్న ముసలావిడ చనిపోయిందని ఆ కాల్ సారాంశం. దీంతో రుద్ర షాక్ అయ్యాడు. వెంటనే కోమలి వైపు తిరగ్గానే.. 'సార్.. దొంగతనం నేను చేసిన మాట వాస్తవమే. అయితే, ముసలావిడ ఎలా చనిపోయిందో ప్రమాణపూర్తిగా నాకు తెలియదు' అంటూ బోరుమన్నది. దీంతో థెఫ్ట్ కేసు కాస్త మిస్టరీ మరణంగా మారడంతో కేసును లోతుగా దర్యాప్తు చేయడం ప్రారంభించాడు రుద్ర. కాగా, పోకిరీలో సీన్‌ను చూడగానే, ఫ్యాన్‌ను ఆన్ చేయగానే.. కోమలి ఎందుకు నిజం ఒప్పేసుకొంది? మీరు కనిపెట్టారా??

# యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా






## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**:(తిమ్మాపూర్) శంకరపట్నం మే 26** ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు, డ్రగ్స్ కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని కోరారు. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని, అందుకే యువజన కాంగ్రెస్ తరఫున క్రీడలను ప్రోత్సహిస్తు న్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత,కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లా డుతూ మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్మమెంట్ నిర్వహించడం ముదావహమన్నారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ,యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు,తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్,ఎల్కపల్లి సిద్దార్థ్, ముక్కెర సతీష్ కుమార్,మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ 32 జట్లు పాల్గొంటుండగా,ప్రారంభ పోటీ తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి, మానకొండూర్ మండలం వన్నారం గ్రామ జట్ల మధ్య జరిగింది

# వరి కొనుగోలులో ఐకెపి అధికారులు నిర్లక్ష్యం వీడాలి

**- సెంటర్లలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**
**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు**



**వికారాబాద్ జిల్లా మే 27 పరిగి :** కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ ఐకెపి సెంటర్ లో జరుగుతున్న ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్న సమాచారన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,సందర్శించి వరి కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఇప్పటివరకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు పంపకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు అనంతరం ఆయన మాట్లాడుతూ... వరి కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఇప్పటివరకు రైతుల దగ్గర కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించకుండా నిర్లక్ష్యం వహించడంతో ఇటీవల కురుస్తున్న అకాల వర్షలకు తడిసిన వరి ధాన్యం పూర్తిగా మొలకెత్తడం జరిగింది. ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను రాష్ట్ర ప్రశ్నించారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎలైగా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అరచేతితో రైతులకు వైకుంఠం చూపి, ప్రస్తుతం రైతులను మోసం చేస్తూ, 500 రూపాయలు పెంచుతా అన్న మాట నెరవేర్చకుండా ఉన్న వడ్లు కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు అని ప్రస్తుతం ఇచ్చే 2320 రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ ప్రకటించిన ధరనే అని అన్నారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటానే వరి ధాన్యం కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు పంపకపోతే తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,బీజేపీ జిల్లా నాయకులు చంద్రలి ంగం,మోనాచారి, బిచ్చయ్య,మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, బీజేపీ ఉపాధ్యక్షు లు కొండా అంజి,రాతికింది రాజు, శ్రీనివాస్, శివ,సంతోష్, రైతులు చిన్నోజి ,పెంటయ్య, నీల్యానాయక్,ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాల్లో అకాల వర్షాలు - ఐకెపి సెంటర్లలో తడిసిన ధాన్యం

**- ఎండకు ఎండుతూ..వానకు తడుస్తున్నాయ్..**
**- సరిపడ లారీలు లేవంటూన్న అధికారులు**
**- జిల్లా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి**
**- పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంతిగారి సురేందర్**



**వికారాబాద్ జిల్లా మే 27 పరిగి :** అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల కొనుగోలు కేంద్రంలోనే నిలిచిపోయిన వరి ధాన్యం అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో నీరు చేరి తడిసి ముద్దవ్వడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్న రైతులు, అధికారులు స్పందించి వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించి సమస్య పరిష్కరించాలన్న పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ 'బిఆర్ఎస్ పార్టీ సినీయర్ నాయకులు అంతిగారి సురేందర్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకొచ్చి నెల రోజులు గడిచిన అధికారులు పట్టించుకోవడం లేదని,రైతులు ఆందోళన చెయ్యడంతో స్వయంగా ఆయా స్థానిక ఎమ్మెల్యేలు వివిధ గ్రామాలలోని పలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి వెంటనే వరి కొనుగోలు చెయ్యాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారు మాత్రం అవేవీ పట్టించుకోకుండా వరి కొనుగోలు కేంద్రాలలో రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ధాన్యం మాత్రం కొనడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన మండిపడ్డారు.– అకాల వర్షాలతో ఆగమవుతున్న అన్నదాతలుఅకాల వర్షాలు అన్నదాతల ఆరుగాల కష్టాన్ని ఆగం ఆగం చేస్తున్నాయి. పొట్ట దశలో ఉన్న పైరు, కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం నీటి పాలవుతుండటాన్ని చూసి రైతన్న గుండె చెరువవుతోంది.యాసంగి సీజన్‌లో పంటలు వేసిన మొదట్లో సాగునీటి కొరతతో రైతులు కష్టాలు పడ్డారు. కానీ ప్రస్తుతం కోతల సమయంలో అకాల వర్షాలు వారికి శరాఘాతంగా మారాయి. మధ్యలో మార్చిలో వడగళ్ల వానలతో వికారాబాద్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.ప్రస్తుత మండు వేసవిలో భారీ వర్షాలు,ఈదురుగాలులు అన్నదాతల వెన్నువిరుస్తున్నాయి .వాతావరణ మార్పులు రైతుల ఆశలకు గండి కొడుతున్నాయి. అకాల వర్షాలు, వడగళ్లతో ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. మామిడికాయలు రాలిపోతున్నాయి. కొన్నేళ్లుగా ఈ నష్టాలు ఆనవాయితీగా మారాయి.– ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ నిధుల నుంచి రైతులకు సహాయం అందించాలి పంట నష్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ నిధుల నుంచి సాయం అందించాలి. అకాల వర్షాల విషయంలో మాత్రం సరిగా అందడం లేదు. వ్యవసాయశాఖ నిబంధనలు కూడా అసంబద్ధంగా ఉంటున్నాయని కర్షకులు ఆరోపిస్తున్నారు.ఒక రైతుకు సంబంధించి మూడో వంతు కంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే సాయం పొందేందుకు అర్హులుగా పరిగణనలోకి తీసుకుంటున్నారు.ఆలోపు నష్టపోయిన వారికి ఎలాంటి సాయం అందడం లేదు. అంటూ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆయా గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రోజుల తరబడి నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతునట్టు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ తెలిపారు.

# నా జీవితాన్ని ఎందుకు నాశనం చేశారు?'.. లాలూ కుటుంబానికి తేజ్ ప్రతాప్ భార్య ప్రశ



**బీహార్** ఆర్జేడీ అధినేత హార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఫేస్‌బుక్ లో శనివారం ఆయన రిలేషన్‌షిప్ పోస్టు వైరల్ కావడం, దాంతో తండ్రి లాలూ యాదవ్ ఆదివారం ఆయనను పార్టీ నుంచి, కుటుంబం నుంచి బహిష్కరించడం చకచకా జరిగిపోయాయి.ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై కొన్నేళ్లుగా భర్త తేజ్‌ప్రతాప్‌కు దూరంగా ఉంటున్న ఐశ్వర్యరాయ్ స్పందించారు. తేజ్ ప్రతాప్ రిలేషన్‌షిప్ గురించి ఆయన కుటుంబానికి ముందే తెలిసినప్పుడు తన జీవితాన్ని ఎందుకు నాశనం చేశారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో అందరి పాత్ర ఉన్నదని, మీడియా ద్వారానే ప్రతి విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. తేజ్ ప్రతాప్ తనను కొట్టి, వేధించినప్పుడు వారి సామాజిక న్యాయం ఎక్కడికి పోయిందని నిలదీశారు.వాళ్లకు ఇప్పుడు సామాజిక న్యాయం గుర్తొచ్చిందని ఎద్దేవా చేశారు. వాళ్లంతా ఒక్కటేనని, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఈ బహిష్కరణ నాటకం ఆడుతున్నారని, ఇందుకు రబ్రీదేవి పథకరచన చేసి ఉంటారని ఆరోపించారు. తన విడాకుల గురించి కూడా తనకు మీడియా ద్వారానే తెలిసిందని అన్నారు. ఏం జరిగిందో వాళ్లనే అడగాలని, తన జీవితాన్ని నాశనం చేయాల్సిన అవసరం ఏముందని ఐశ్వర్య ప్రశ్నించారు.తన భవిష్యత్తు గురించి కూడా వాళ్లనే అడగాలని మీడియాను కోరారు. కాగా శనివారం తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు ప్రత్యక్షమైంది. ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ఆ పోస్టులో ఉంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత పన్నెండేళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నామని ఆమె పేర్కొన్నారు. ఇది కాస్త సామాజిక లాలూ యాదవ్ కఠిన చర్యలు తీసుకున్నారు. తేజ్ ప్రతాప్‌ను పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.తమ కుమారుడు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు.. సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న సమష్టి పోరాటాన్ని బలహీనపరుస్తున్నాయని లాలూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తేజ్ ప్రతాప్ ప్రవర్తన కుటుంబ విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై తేజ్ ప్రతాప్‌కు ఆర్జేడీ పార్టీలో, తమ కుటుంబంలో స్థానం లేదని స్పష్టం చేశారు.కాగా తేజ్ ప్రతాప్ 2018 లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు. అయితే వారి మధ్య విభేదాలు రావడంతో ఐశ్వర్య ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఇప్పుడు తాజా పరిణామాలు చోటుచేసుకోవడం ఈ ఏడాదిలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమేనని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# బీచ్‌లో పడవ ప్రమాదం.. మాజీ క్రికెటర్ గంగూలీకి తప్పిన ప్రాణాపాయం..!

టీమిండియా మాజీ సారథి సౌరభ్ గంగూలీ సోదరుడు స్నేహాశిష్ గంగూలీ ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. ప్రస్తుతం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌అధ్యక్షుడు డిగా కొనసాగుతున్న ఆయన పూరీలో జరిగిన బోటు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. రెండు రోజుల క్రితం ఈ సంఘటన జరిగిందని క్యాబ్ తెలిపింది. అసలు ఏం జరిగిదంటే..? భార్య అర్పితతో కలిసి పూరీ బీచ్‌లో పడవ షికారుకు వెళ్లాడు గంగూలీ.కాసేపటికే వాళ్లు



ప్రయాణిస్తున్న పడవ అనుకోకుండా ప్రమాదానికి గురైంది. బోటు రివర్స్ కావడంతో, వాళ్లు భయంతో అరవడం మొదలు పెట్టారు. పడవ మునిపోతుండడం గమనించిన జాలరులు, స్థానికులు పరుగున వెళ్లి గంగూలీ, ఆయన భార్యను కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చారు. ఆతర్వాత వైద్య పరీక్షలు అనంతరం.. ఆరోగ్యం బాగానే ఉందని తెలియడంతో ఇరువురు కోల్‌కతా చేరుకున్నారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం మెరుగ్గా ఉందని క్యాబ్ వెల్లడించింది.

## అతడు తెలివైన బౌలర్.. మాకు అద్భుతమైన ఆల్‌రౌండర్ దొరికినట్టే..

ఐపీఎల్ 18వ సీజన్‌లో స్థాయికి తగ్గట్టు ఆడలేకపోయిన సన్‌రైజర్స హైదరాబాద్.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రికార్డు స్కోర్‌తో అలరించింది. హెన్రిచ్ క్లాసెన్స్వీరోచిత సెంచరీతో చెలరేగగా.. నిరుడు ఫైనల్లో తమను ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించిన కమిన్స్ సేన డిఫెండింగ్ ఛాంపియన్‌కు ఘోర పరాభవాన్ని కట్టబెట్టింది. అయితే.. యువ స్పిన్నర్ హర్ష్ దూబే సంచలన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యాట్రిక్



మిస్ అయిన ఈ కుర్రాడిపై హెడ్ కోచ్ డానియల్ వెటోరీ ప్రశంసల వర్షం కురిపించాడు.'ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో హర్ష్ దూబే అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆలస్యంగా జట్టులోకి వచ్చినప్పటికీ ఈ కుర్రాడు తన నైపుణ్యంతో ఆకట్టుకున్నాడు. అతడి ప్రదర్శన పట్ల టీమ్ మేనేజ్‌మెంట్ అంతా సంతోషంగా ఉంది. దూబే చాలా తెలివైన బౌలర్. పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటాడు. అంతుకు తగ్గట్టుగా తన బౌలింగ్‌ను మార్చుకుంటాడు. కానీ, మారోజుల్లో మేము అతడిలా చేయలేక పోయాం. గత మూడు మ్యాచుల్లో దూబే తన బౌలింగ్‌తో అందరి మెప్పు పొందాడు.

## ఆర్‌సీబీకి కొత్త జోష్ జట్టుతో కలిసిన హాజిల్‌వుడ్

**లక్నో:** ప్లేఆఫ్స్‌కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అభిమానులకు అదిరిపోయే శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ లక్నోలో జట్టుతో కలిశాడు.భారత్-పాక్ దేశాల ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ వారం రోజులు వాయిదా పడటంతో ఆస్ట్రేలియాకు వెళ్లిపోయిన ఈ ఆసీస్



పేసర్ తిరిగి రావడం కష్టమేనని అనుకున్నా..ప్లేఆఫ్స్‌కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అభిమాను లకు అదిరిపోయే శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ లక్నోలో జట్టుతో కలిశాడు. ఎట్టకేలకు అతడు జట్టుతో కలవడ ంతోబెంగళూరుబౌలింగ్ విభాగం పటిష్టమైంది.

## జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన.. జియో హాట్‌స్టార్‌కు డిజిటల్ హక్కులు..!

ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేస్తున్న జియో సంస్థ మరోమారు అభిమానులకు క్రీడా వినోదం పంచనుంది. త్వరలో భారత్, ఇంగ్లండ్ ఐదు టెస్టు మ్యాచ్‌ల డిజిటల్ మీడియా హక్కుల ను జియో హాట్‌స్టార్ దక్కిం చుకుంది. సోనీ స్పోర్ట్స్ ఎంటర్‌టై న్‌మెంట్, కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమి టెడ సంస్థలతో పోటీపడి .. డిజిటల్ రైట్స్ సొం తం చేసుకుందని సమాచారం. ఈ విషయాన్ని



క్రిక్‌బజ్ సోమవారం వెల్లడించింది.జూన్‌లో మొదలయ్యే ఇంగ్లండ్ పర్యటన డిటిటల్ హకు క్ల కోసం ఏప్రిల్ నెల నుంచే జియో హాట్‌స్టార్, సోనీ స్పోర్ట్స్, కల్వర్ మ్యాక్స్ సంస్థల మధ్య మ ంతనాలు జరుగుతున్నాయి. అయితే.. భారత జట్టుకు కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ను ప్రకటి ంచిన తర్వాత చర్చలు చివరి దశకు వచ్చాయి. ఎట్టకేలకు ఆదివారం జియో హాట్‌స్టార్ ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ డిజిటల్ రైట్స్‌ను సొంతం చేసుకుంది. అయితే.. సోనీ సంస్థ కూడా డిజిటల్ మ్యాచ్‌లను ప్రసారం చేసేందుకు ఇరువురి మధ్య అంగీకారం కుదిరింది.

## రన్నరప్‌తో సరి ఫైనల్‌లో తడబడ్డ శ్రీకాంత్

### మలేషియా మాస్టర్స్

**కౌలాలంపూర్:** మలేషియా మాస్టర్స్‌లో సంచలన విజయాలతో ఫైనల్ చేరిన భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ పోరాటం రన్నరప్‌తో ముగిసింది. బీడబ్ల్యూఎఫ్ నిర్వహించే టోర్నీలలో ఆరేండ్ల తర్వాత ఫైనల్‌కు అర్హత సాధించిన అతడు.. కీలక పోరులో తడబాటుకు గురయా ్యడు. క్వాలిఫయర్ దశ నుంచి మొదలుకుని సెమీస్ దాకా తనకంటే మెరుగైన ర్యాంకు కలిగిన షట్లర్లకు షాకిచ్చిన ఈ ప్రపంచ మాజీ నెంబర్ వన్.. ఫైనల్‌లో మాత్రం ఆ స్థాయి ప్రదర్శన చేయలేక చతికిలపడ్డాడు. ఆదివారం ఇక్కడ జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో



శ్రీకాంత్.. 11-21, 9-21తో చైనా షట్లర్, ప్రపంచ నాలుగో ర్యాంకర్ లి షెంగ్ ఫెంగ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. వరుస గేమ్‌లలో చిత్తైన శ్రీకాంత్.. ఆరంభం నుంచే తడబడి మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. 36 నిమిషాల్లోనే ఆటను ముగించిన లి షెంగ్.. మ్యాచ్ ఆసాంతం శ్రీకాంత్ చేసిన అనవసర తప్పిదాలను అందిపుచ్చుకుని వాటిని అతడికి అనుకూలంగా మలుచుకున్నాడు.తొలి గేమ్ ఆరంభంలోనే 14-8తో లి ఆధిక్యంలోకి దూసుకెళ్లగా శ్రీకాంత్ కాస్త పుంజుకోవడంతో దానిని 10-16కు తగ్గించాడు. కానీ లి మాత్రం దూకుడును కొనసాగిస్తూ ఆ గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్ ఏకపక్షంగానే సాగడంతో శ్రీకాంత్‌కు నిరాశ తప్పలేదు. ఫైన ల్‌లో ఓడినా తన ఆట పట్ల సంతృప్తిగా ఉన్నా నని, తుదిపోరులో తనకు ఆశించిన ఫలిత ం రాకపోయినా టోర్నీ ఆసాంతం మంచి ప్రదర్శన చేశాననిమ్యాచ్ అనంతరం శ్రీకాంత్ తెలిపాడు.

## భారత్ ఖాతాలో మరో రజతం, కాంస్యం

ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ కప్

ఢిల్లీ: జర్మనీ వేదికగా జరుగుతున్న ఐఎస్-ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ కప్‌లో భారత యువ షూటర్లు అదరగొడుతున్నారు. ఆదివారం జరిగిన పది మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ రజతం, కాంస్యం దక్కించుకుంది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో నరేన్ ప్రణవ్-ఖాయతి చౌదరి ద్వయం.. 631 పాయింట్లు స్కోరు చేసి తృటిలో పసిడి పతకాన్ని కోల్పోయినా రజతంతో సరిపెట్టుకుంది.చైనా జోడీ యుటింగ్-లివాన్లిన్.. 632.6 స్కోరుతో



స్వర్ణం గెలుచుకుంది. 14వ షాట్ వరకూ భారత్,చైనా సమాన పాయింట్లతో సాగినా 15వ షాట్‌కు చైనా షూటర్లు.. 0.5 పాయింట్లు ఎక్కువ స్కోరు చేసి పసిడి కైవసం చేసుకున్నారు. ఇక కాంస్య పోరులో హిమాన్షు-శాంభవి జంట.. 629.5 పాయింట్లు స్కోరుతో అమెరికన్ జోడీ గ్రిఫిన్-స్పెన్సర్‌ను ఓడించి కాంస్యం దక్కించుకుంది.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. 82వేల ఎగువన ముగిసిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఉదయం మార్కెట్లు లాభాల్లోనే మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,928.95 పాయింట్ల లాభంతో మొదలైంది. ఇంట్రాడేలో 81,867.23 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,492.24 పాయింట్ల దాకా పెరిగింది. ఎ దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంత ర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాల నేపథ్యంలో



ఉదయం మార్కెట్లు లాభాల్లోనే మొదలయ్యా యి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,928.95 పాయింట్ల లాభంతో మొదలైంది. చివరకు 455.38 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,001.15 వద్ద ముగి సింది. దాదాపు 2213 షేర్లు లాభపడగా.. మరో 1,700 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్ఎం, హిందాల్కో, ట్రెంట్, నెస్లే, హెచ్‌సీఎల్ టెక్, ఐటీసీ, టాటా మోటార్స్, హెచ్‌యూఎల్, లార్సెన్, టెక్ మహీంద్రా లాభపడ్డాయి. ఎక్స్‌టర్నల్, కొటక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, మారుతి సుజుకీ, గ్రాసిమ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి.

## లాకర్ కావాలా నాయనా.. ?

లాకర్ కావాలా నాయనా.. ?

ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో చార్జీలెంత? నగలు, డాక్యుమెంట్ల వంటి విలువైనవాటి కోసం నమ్మదగిన బ్యాంకింగ్ సేవల్లో సేఫ్ డిపాజిట్ లాకర్లదే కీలకపాత్ర. అందుకే ఇటీవలికాలంలో వీటికి ఆదరణ, ప్రాధాన్యత పెరుగుతూ ఉన్నాయి. ఇండ్లలో భద్రత అంతంతమాత్రంగా ఉండటం కూడా ఈ లాకర్ల గిరాకీని అమాంతం పెంచేసింది. మరి లాకర్లలో ఏయే రకాలుంటాయి? వాటికి వర్తించే చార్జీలు ఎలా ఉంటాయి? అన్న వివరాలు తెలుసా? అయితే మీ కోసమే ఇది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో లాకర్లు,



వాటి చార్జీల గురించి తెలుసుకుందాం.ఇదీ సంగతి..లాకర్ పరిమాణం, గ్రామీణ, పట్టణ, నగర, మెట్రో నగరాలనుబట్టి లాకర్ల చార్జీలు మారుతూ ఉంటాయి. బ్యాంక్ పాలసీలపైనా ఇవి ఆధారపడి ఉంటాయి. ఆయా బ్యాంకుల్లో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కూడా అదనంగా పడుతుంది. ఇక అటు ఖాతాదారులు, ఇటు బ్యాంకర్లు లాకర్ల విషయంలో బాధ్యతాయుతంగా ఉండాల్సి ఉంటుంది. షరతులు వర్తిస్తాయి. లాకర్లు అందుబాటులో ఉంటేనే ఖాతాదారులకు బ్యాంకులు ఇవ్వడం జరుగుతుంది. కస్టమర్‌కు లాకర్ ఇవ్వాలా? వద్దా? అన్నది బ్యాంక్ శాఖదే తుది నిర్ణయం.ఎస్బీఐలో..స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వన్-టైమ్ లాకర్ రిజిస్ట్రేషన్ ఫీజు చిన్న, మధ్యశ్రేణికిగాను రూ.500 (జీఎస్టీ అదనం) ఉంటుంది. భారీ, అతి భారీ లాకర్లకు ఈ ఫీజు రూ.1,000 (జీఎస్టీ అదనం)గా ఉన్నది. అలాగే లాకర్ సైజునుబట్టి వార్షిక చార్జీలు రూ.2,000 నుంచి రూ.12,000 వరకు ఉన్నాయి.

## ఎస్టేట్ ప్లానింగ్ తెలుసా?

పర్సనల్ ఫైనాన్స్‌లో ఎస్టేట్ ప్లానింగ్ ఎంతో కీలకమైన అంశం. మీ తదనంతరం మీ వారసులకు మీ కష్టార్జితాన్ని సాఫీగా బదిలీ చేయడంలో ఎస్టేట్ ప్లానింగ్‌దే ప్రధాన పాత్ర. కుటుంబ పెద్ద చనిపోయాక.. ఆ కుటుంబ సభ్యులు ఆస్తి తగాదాల్లో ఏ స్థాయిలో కొట్లాడుకుంటున్నారో చూస్తూనే ఉన్నాం. కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నవారెందరో. ఇంకొందరైతే ఆస్తి తగాదాలతో కత్తులు దూసుకుంటున్నారు. హత్యలు చేసి జైలుపాలవుతున్నారు. ఈ అనర్థాలన్నింటికీ ఏమాత్రం వీల్లేకుండా ఎస్టేట్ ప్లానింగ్‌తో చెక్ పెట్టవచ్చు. వీలునామాజి దేశీయంగా ఆస్తుల పంపకాల్లో విస్తృతంగా వినియోగించేది వీలునామా. స్థిరచరాస్తులను తన మరణానంతరం ఎవరికేది అని వ్రాతపూర్వకంగా నిర్ణయించేదే వీలునామా. అయితే ఏ ఆస్తులనైతే పంచుతున్నారో ఆ ఆస్తుల యజమాని సంతకం దీనిపై ఉండాలి. అంతేగాక ఇద్దరు సాక్షుల సమక్షంలో ఈ ప్రక్రియ జరిగినప్పుడే దానికి విలువ



ఉంటుంది.ట్రస్ట్ ఏర్పాటు చాలా సంపన్న కుటుంబాల్లో తమ అత్యంత విలువైన సంపదను లేదా ఆస్తులను వారసులకు ఇవ్వడానికి ముందు ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి దానికి ఆ మొత్తాన్ని యజమానులు అప్పగిస్తారు. వారసులు మైనర్లు అయినప్పుడు లేదా దివ్యాంగులై ఇతరుల మీద ఆధారపడినప్పుడు ట్రస్ట్‌ల ఆలోచన సరైనదని చెప్పవచ్చు. ఇక మరికొన్ని సందర్భాల్లో వారసుల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు కూడా యజమానులు ఈ ట్రస్టులపైనే ఆధారపడుతారు.నామినేషన్ ఆస్తుల బదిలీ ప్రక్రియ సజావుగా సాగడానికి నామినీల నమోదు చాలా ముఖ్యం. బ్యాంక్ ఖాతాలు, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ పాలసీల వంటి ఆర్థిక సాధనాల్లో అప్‌డేటెడ్ నామినేషన్ కీలకం. అప్పుడే మీ తదనంతరం ఆ సొమ్ము మీరు కోరుకున్నవారికి చెందుతుంది. లేదంటే కుటుంబ తగాదాలు, న్యాయపరమైన చిక్కులు తప్పవు.ఉమ్మడి యాజమాన్యం ఆస్తులు లేదా బ్యాంక్ ఖాతాలను పిల్లలు లేక భాగస్వామితో కలిసి సంయుక్తంగా నడిపించవచ్చు. జాయింట్ ఓనర్‌షిప్‌తో మరణానంతరం ఆస్తులు, నగదు బదిలీకి మార్గం సుగమమవుతుంది. అయితే కొన్ని పత్రాలు, చట్టాలకు లోబడి ఇదంతా జరుగుతుంది.చివరగా..అప్‌డేట్ ఎస్టేట్ ప్లానింగ్ డాక్యుమెంట్లను తరచూ లేదా జీవితంలో కీలక మార్పులు, పరిణామాలు ఎదురైనప్పుడు సమీక్షించుకోవడం అవసరం. న్యాయ, ఆర్థిక నిపుణులు సలహాలతో ఎస్టేట్ ప్లానింగ్ చేసుకోవడం ఉత్తమం. అప్పుడే న్యాయపరమైన, పన్నులకు సంబంధించిన ఇబ్బందులు దరిచేరవు.

## జీడీపీ గణాంకాలే దిక్సూచి

దేశీయ స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం కొనసాగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు మదుపరులను ప్రభావితం చేస్తున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల నడుమ నష్టాలనే మూటగట్టుకున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం కొనసాగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు మదుపరులను ప్రభావితం చేస్తున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల నడుమ నష్టాలనే మూటగట్టుకున్నాయి.అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బీఎస్‌ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 609.51 పాయింట్లు లేదా 0.74 శాతం కోల్పోయి 81,721.08 వద్ద స్థిరపడింది.ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 166.65 పాయింట్లు లేదా 0.66 శాతం పడిపోయి 24,853.15 దగ్గర ముగిసింది. దీంతో ఈ వారం కూడా సూచీలు హెచ్చుతగ్గులకు లోనుకావచ్చున్న అంచనాలైతే ఉన్నాయి. ఈ జనవరి-మార్చి , 2024-25కుగాను దేశ



జీడీపీ గణాంకాలు ఈ నెల 30న విడుదలవు తున్నాయి. దీంతో సహజంగానే ట్రేడింగ్ ప్రభావితం కానున్నది.గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుక న్నవి. ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణం గా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేరొ క్నన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్ర మే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్

# డీ-మెర్జింగ్‌తో వాటాదారులకు లాభమే

## టాటా మోటర్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్

**నూఢిల్లీ, :** టాటా మోటర్స్‌ను విడగొట్టే ప్రతిపాదనతో దీర్ఘకాలికంగా వాటాదారులకు లాభం చేకూరనున్నదని కంపెనీ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. కంపెనీ 80వ వాటాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టాటా మోటర్స్‌ను రెండు సంస్థలుగా విడగొట్టి కమర్షియల్ వాహనాలు, ప్యాసింజర్ వాహన విభాగాలుగా విడగొట్టి స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.ఈ ప్రతిపాదనకు ఇప్పటికే వాటాదారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఈ ఏడాది రెండో అర్ధభాగం నాటికి టాటా మోటర్స్ రెండు సంస్థలుగా మారబోతున్నది. వ్యాపార వ్యూహాత్మకంలో భాగంగా పలు సంస్థలను విడగొట్టాలని నిర్ణయించినట్టు, డీ-మెర్జింగ్‌తో వాటాదారులకు లాభమే టాటా మోటర్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ నూఢిల్లీ, మే 24: టాటా మోటర్స్‌ను విడగొట్టే ప్రతిపాదనతో దీర్ఘకాలికంగా వాటాదారులకు లాభం చేకూరనున్నదని కంపెనీ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. కంపెనీ 80వ వాటాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టాటా మోటర్స్‌ను రెండు సంస్థలుగా విడగొట్టి కమర్షియల్ వాహనాలు, ప్యాసింజర్ వాహన విభాగాలుగా విడగొట్టి స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.టాటా మోటర్స్‌ను విడగొట్టే ప్రతిపాదనతో దీర్ఘకాలికంగా వాటాదారులకు లాభం చేకూరనున్నదని కంపెనీ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. కంపెనీ 80వ వాటాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టాటా మోటర్స్‌ను రెండు సంస్థలుగా విడగొట్టి కమర్షియల్ వాహనాలు, ప్యాసింజర్ వాహన విభాగాలుగా విడగొట్టి స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.ఈ ప్రతిపాదనకు ఇప్పటికే వాటాదారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఈ ఏడాది రెండో అర్ధభాగం నాటికి టాటా మోటర్స్ రెండు సంస్థలుగా మారబోతున్నది.

## ఇండస్ట్రీలో ఎవరి దారి వాళ్లదే.. దిల్ రాజు షాకింగ్ కామెంట్స్



తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారని తెలిసిందే. రెంటల్ బేసిస్‌లో (అద్దె ప్రాతిపదిక) సినిమాలు ప్రదర్శించ లేకపోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో ఐక్యత లేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇండస్ట్రీలో ఎవరి దారి వాళ్లదేనని.. అందరం కూర్చొని మాట్లాడితే ఎలాంటి వివాదం ఉండదన్నారు. పేరుకే పెద్దలం.. కానీ అందరం కూర్చొని మాట్లాడాలంటే భయం. జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ అనే వార్త తొలి రోజు నుంచీ తప్పే. దాన్ని ఛాంబర్, ఎగ్జిబిటర్లు ఖండించకపోవడం వల్లే అంతా జరిగిందన్నారు .పవన్ కల్యాణ్ ఇండస్ట్రీకి మంచి ప్రోత్సాహం ఇచ్చారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో నిర్మాతలం బాగుపడుతున్నామని పేర్కొన్నారు. ఎవరికివాళ్లు సొంత లాభం చూసుకుంటున్నారు తప్ప అందరూ కలవడం లేదన్నారు. రెండు ప్రభుత్వాలు ఇండస్ట్రీతో బాగున్నాయి. కానీ ప్రభుత్వాలతో మాట్లాడే ఐక్యత తమలోనే లేదంటూ చెప్పుకొచ్చారు దిల్ రాజు. ఇప్పుడీ కామెంట్స్ ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి.

## ప్రేక్షకులని ఇరిటేట్ చేసిన మల్టీ ప్లెక్స్
### నిర్వాహకులు..తలబిరుసు సమాధానాలు చెప్పడంతో



% ఇటీవల పాపులర్ మల్టీప్లెక్స్ సినిమా ప్రదర్శనకి వచ్చిన వారికి తీవ్ర నిరాశను మిగిల్చినట్టు వార్తలు వచ్చాయి. ఇప్పుడు అలాంటి ఘటన ఘట్కోపర్‌లోని ఐనాక్స్ ఆర్–సిటీలో మిషన్ ఇంపాజిబుల్‌షో విషయంలో జరిగింది. మల్టీప్లెక్స్ యాజమాన్యం ప్రేక్షకులకి చిరాకు తెప్పించడంతో వారు విసుగొచ్చి వెళ్లిపోయారట. సినిమా చూసేందుకు 10.30 పీఎం షో కోసం ఉత్సాహంగా ఎదురు చూస్తున్న 50 మంది సినీ ప్రేక్షకులు గంటకి పైగా వెయిట్ చేసి చివరికి నిరాశతో వెళ్లిపోయారు. మేటర్‌లోకి వెళితే ఘట్కోపర్‌లోని ఐనాక్స్ ఆర్–సిటీ నిర్వాహకులు 10.30కి షో అయితే 11.30 –12 మిడ్ నైట్ వరకూ షో వేయకుండా ప్రేక్షకులు పడిగాపులు కాసేలా చేశారట.ఐదు నిమిషాలలో షో వేస్తామని చెబుతున్నా కూడా వారు వేయకపోగా గంటన్నర సేపు వెయిట్ చేయించారట. చెప్పిన కారణానికి అక్కడ జరిగిన సన్నివేశానికి పొంతన లేకపోవడంతో ప్రేక్షకులు సీరియస్ అయ్యారు. థియేటర్ లో గంటల కొద్దీ వేచి చూసిన వారిలో వృద్ధులు, పిల్లలతో పాటు తరలి వచ్చిన కుటుంబ సభ్యులు ఉన్నారు. వారంతా అసహనం వ్యక్తం చేశారు. ఫుడ్ కూపన్స్ కోసం పే చేసిన డబ్బుని వెనక్కి ఇవ్వాల్సిందిగా కోరగా, యాజమాన్యం తలబిరుసు సమాధానం చెప్పారట. బాధ్యతారాహిత్యంగా వారు వ్యవహరించడం చాలా మందికి కోపం తెప్పించిందట.తలెత్తిన సమస్య గురించి నిజం చెప్పకుండా, అబద్ధాలతో బొంకేందుకు ప్రయత్నించారు. దీంతో ప్రేక్షకులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. థియేటర్ సభ్యుడు ఒకరు కెడిఎమ్‌తో సాంకేతిక సమస్య%–% అని చెప్పారు. కానీ థియేటర్ లో ప్రొజెక్షన్ ఆపరేటర్ లేరని ప్రేక్షకులు గమనించారు. సినిమా వేసే ముందు ప్రకటనలు వేయలేదు.. సినిమాని కూడా వేయలేదు. ఇంటికి వెళ్లి బుకింగ్ యాప్‌ల నుండి వాపసు పొందండి అంటూ తలబిరుసు సమాధానం చెప్పారు. విసుగు చెందిన ప్రేక్షకులు ఐనాక్స్ నిర్వాహకులను తిడుతూ, ఇక ఎప్పటికీ ఇలాంటి చెత్త థియేటర్లకు రాకూడదని నిర్ణయించుకున్నారు.

## పవన్ కల్యాణ్ సినిమాను ఆపే ధైర్యం ఎవరూ చేయరు : దిల్ రాజు



తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారని తెలిసిందే. రెంటల్ బేసిస్‌లో (అద్దె ప్రాతిపదిక) సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. తాజాగా ఈ అంశంపై దిల్ రాజు స్పందించారు.థియేటర్ల మూసివేత వద్దని 24న మీటింగ్ పెట్టాం. కానీ ఈ లోపు విషయం డైవర్ట్ అయిపోయింది. పవన్ కల్యాన్ సినిమాపైకి విషయం వెళ్లిందన్నారు దిల్ రాజు. హరిహర వీరమల్లు సినిమాలో మేలో విడుదలవుతుందని చెప్పారు. తర్వాత కొన్ని కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడ్డదని చెప్పారు. పవన్ కల్యాణ్ సినిమాను ఆపే దమ్ము, ధైర్యం ఎవరూ చేయరు. సినిమా విడుదల, టికెట్ రేట్ల విషయంలో నిర్మాతలకు పవన్ కల్యాణ్ పూర్తి మద్దతు తెలిపారు. ఎవరికి వారే వారి సినిమాలను గురించి అడుగుతున్నారు. ఫిలిం ఛాంబర్‌లోనే యూనిటీ లేదు. పవన్ కల్యాణ్ సినిమాను టార్గెట్ చేశామనడం తప్పన్నారు .తొలిరోజే గేమ్ చేంజర్ పైరసీ..గేమ్ చేంజర్ మూవీ తొలిరోజే పైరసీ వచ్చింది. ఆ పైరసీ చేసింది కూడా మరో నిర్మాతే కావచ్చు. ఇండస్ట్రీలో కొందరు నీచంగా ప్రవర్తిస్తున్నా‌న్నారు దిల్ రాజు . తెలంగాణలో 370 థియేటర్లు ఉంటే నాకు 30 థియేటర్లున్నాయి. పర్సంటేజ్ విధానం ఉంటే బాగుంటుందని కొందరు చెప్పారు. ఆరు నెలలుగా వస్తున్న రెవెన్యూ గురించి ఆరా తీశాం. రెంట్, పర్సంటేజ్ పద్ధతిలో ఆడే సినిమాలపైనే వివాదం నెలకొందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో కొందరు ఎగ్జిబిటర్లు , డిస్ట్రిబ్యూటర్లు భేటీ అయ్యారు. ఎగ్జిబిటర్ల మీటింగ్‌తో అసలు టాపిక్ మొదలైందన్నారు. ఇది ఆ జిల్లా ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల విషయం మాత్రమే. సినిమాలకు మొదటి వారం రెంట్ ఇస్తాం. రెండో వారం నుంచి పర్సెంటేజ్ ఇస్తున్నాం. నష్టమెందుకు వస్తుందో ఆరాతీశామన్నారు .ప్రస్తుతం అత్యధిక సినిమాలు పర్సెంటేజ్ విధానంపైనే ఆడుతున్నాయని దిల్ రాజు పేర్కొన్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ లేదా పర్సెంటేజ్ విధానంలోనే ఆడిస్తున్నారు. అలాంటి ఎగ్జిబిటర్లే తూర్పుగోదావరి జిల్లాలో సమావేశం పెట్టారు. ఎగ్జిబిటర్ల డిమాండ్లను డిస్ట్రిబ్యూటర్లు ఒప్పుకోలేదు. తమ పర్సెంటేజ్ విధానం అమలు చేయకపోతే థియేటర్లు బంద్ చేస్తామని ఎగ్జిబిటర్లు అన్నారు. మాకు పర్సెంటేజీ విధానం కావాలని ఆ సమావేశంలో ఎగ్జిబిటర్లు చెప్పారని చెప్పుకొచ్చారు దిల్ రాజు.కాగా కొన్ని రోజులుగా రెంటల్ పద్ధతిలో సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని ఓ వైపు ఎగ్జిబిటర్లు అంటుండగా.. మరోవైపు వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది.

## కొత్త ఇల్లు కొనింది.. ఇప్పుడు ఫ్యామిలీతో
### శ్రీలంకలో వాలింది.. వైరల్ అవుతున్న ఫొటోలు



యాంకర్‌గా తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అనసూయ ఇప్పుడు నటిగా రాణిస్తుంది. రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర అనసూయ ఫేట్‌ని మార్చింది అని చెప్పాలి. ఈ సినిమా తర్వాత అనసూయకి వరుస అవకాశాలు రావడం, వాటితో తన సత్తా నిరూపించుకోవడం మనం చూశాం. పుష్ప ఫ్రాంచైజీలో దాక్షాయణి అనే పాత్రలో నటించి దేశ వ్యాప్తంగా మంచి క్రేజ్ తెచ్చుకుంది అనసూయ. ఇక ఇప్పుడు టీవీ షోలలో జడ్జిగా కూడా సందడి చేస్తుంది. సోషల్ మీడియాలో అయితే ఈ అమ్మడి రచ్చ పీక్స్‌లోనే ఉంటుంది. షార్ట్ డ్రెస్సులు, నెక్ లెస్ బ్లౌజ్, టాప్ లెస్ డ్రెస్సులతో తన అందాలన్ని చూపిస్తూ అబ్బాయిలకు నేత్రానందాన్ని కలిగిస్తుందిఇక ఇద్దరు పిల్లలు, భర్తతో హ్యాపీగా ఫ్యామిలీ లీడ్ చేస్తున్న ఈ అమ్మడు ఖాళీ సమయాలలో విహార యాత్రలకి కూడా వెళుతుంటుంది. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా అనసూయ ఫ్యామిలీతో కలిసి శ్రీలంకకు వెళ్లి ఎంజాయ్ చేస్తూ ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. చిన్న పిల్లలా మారి జింకలు, ఏనుగులతో కలిసి సందడి చేస్తుంది. అనసూయ ఏ పోస్ట్ పెట్టిన కూడా అది క్షణాలలో వైరల్ అవుతుంటుంది. ఇప్పుడు అనసూయ శ్రీలంక టూర్ పిక్స్ కూడా సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి.యాంకర్‌గా తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అనసూయ ఇప్పుడు నటిగా రాణిస్తుంది. రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర అనసూయ ఫేట్‌ని మార్చింది అని చెప్పాలి. ఈ సినిమా తర్వాత అనసూయకి వరుస అవకాశాలు రావడం, వాటితో తన సత్తా నిరూపించుకోవడం మనం చూశాం. పుష్ప ఫ్రాంచైజీలో దాక్షాయణి అనే పాత్రలో నటించి దేశ వ్యాప్తంగా మంచి క్రేజ్ తెచ్చుకుంది అనసూయ.దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే పాలసీని పాటిస్తూ రెండు చేతులా సంపాదిస్తుంది. ఈ క్రమంలోనే లగ్జరీ హౌజ్ కొనుగోలు చేసింది అనసూయ. పెద్ద కొడుకు శౌర్య భరద్వాజ్ కు ఉపనయనం అంటూ ఫ్యామిలీ ఫంక్షన్ కూడా చేసింది. ఇందుకు సంబంధించిన ఫోటోలని కూడా షేర్ చేసింది. ఇక హోమం రోజు తన ఇంట్లోకి హనుమంతుడు వచ్చాడంటూ ఎమోషనల్ అయింది. ఇక ఇప్పుడు టీవీ షోలలో జడ్జిగా కూడా సందడి చేస్తుంది. సోషల్ మీడియాలో అయితే ఈ అమ్మడి రచ్చ పీక్స్‌లోనే ఉంటుంది. షార్ట్ డ్రెస్సులు, నెక్ లెస్ బ్లౌజ్, టాప్ లెస్ డ్రెస్సులతో తన అందాలన్ని చూపిస్తూ అబ్బాయిలకు నేత్రానందాన్ని కలిగిస్తుందిఇక ఇద్దరు పిల్లలు, భర్తతో హ్యాపీగా ఫ్యామిలీ లీడ్ చేస్తున్న ఈ అమ్మడు ఖాళీ సమయాలలో విహార యాత్రలకి కూడా వెళుతుంటుంది. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా అనసూయ ఫ్యామిలీతో కలిసి శ్రీలంకకు వెళ్లి ఎంజాయ్ చేస్తూ ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇదంతా ఒక ఎత్తయితే, రీసెంట్‌గా సంప్రదాయ చీరకట్టులో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, దాని వెనుక ఉన్న కష్టాలను సిగ్గుపడకుండా చెప్పింది. ఈ చీరకట్టులో ఉన్న అందం, ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. అయితే వెనుక కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. పదహారు గంటల సుదీర్ఘ షూటింగ్ సమయంలో, సరైన టైమ్ కు బాత్రూమ్ కి వెళ్లలేని ఇబ్బంది కలుగుతుంది. అయిన కూడా ఈ పోరాటంలో ప్రతి అంశం నాకు ఎంతో విలువైంది అని చెప్పుకొచ్చింది.

## కన్నప్పలో ప్రభాస్ రుద్రుడిగా ఎంత సేపు కనిపించనున్నారో తెలుసా?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం తను ప్రధాన పాత్రలో రూపొందుతున్న సినిమాల షూటింగ్ పూర్తి చేస్తూనే మరోవైపు గెస్ట్ రోల్‌లో కూడా కనిపించి అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కన్నప్ప చిత్రంలో టాలీవుడ్, బాలీవుడ్, మలయాళం, తమిళ ఇండస్ట్రీలకు చెందిన అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రాచీన భారతీయ కన్నప్ప కథాంశం ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు మంచు విష్ణు.'కన్నప్ప' మూవీ మొత్తం రన్ టైం 3 గంటల 10 నిమిషాలు ఉంటుందని చెప్పిన విష్ణు.. 'ప్రభాస్‌ను మొదట గెస్ట్ రోల్ కోసం తీసుకున్నాం అని అన్నారు. ఆ తర్వాత 30 నిమిషాలు పెంచాం. 'కన్నప్ప'లో చివరి 50 నిమిషాలు ఆయన కనిపించి అలరిస్తారు. ఇక మోహన్ బాబు, ప్రభాస్ మధ్య సీన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. మోహన్ లాల్ రోల్ 15 నిమిషాలు, శివుడిగా అక్షయ్ కుమార్ 10 నిమిషాలు స్క్రీన్‌పై సందడి చేయనున్నారు. ఇప్పటివరకూ నా కెరీర్‌లో ఇంత భారీ సినిమా చేయలేదు అని విష్ణు స్పష్టం చేశారు. మోహన్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ముకేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ మరియు చేస్తున్నారు.సినిమాలో రుద్ర అవతారంలో ప్రభాస్ కనిపించి సందడి చేయనున్నాడు. ఇక ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, లుక్స్ ఆకట్టుకోగా.. మరో కొత్త పాటను ఈ నెల 28న రిలీజ్ చేయనున్నట్లు మూవీ టీం వెల్లడించింది. శ్రీకాళ హస్తి అనే పాటను మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఆలపించగా, స్టీఫెన్ దేవస్సీ మ్యూజిక్ అందించారు. చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగు ఇండస్ట్రీలో అత్యంత హైప్ క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. కొన్నేళ్లుగా ఒక్క మంచి హిట్ కూడా అందుకోలేకపోయిన విష్ణు ఈ మూవీతో అయిన సక్సెస్ సాధిస్తాడా చూడాలి.

## ఈ వారం ఓటీటీ, థియేటర్స్‌లో సందడి చేయనున్న సినిమాలు ఏంటి?




ప్రతి వారం ప్రేక్షకులని అలరించేందుకు థియేటర్స్‌తో పాటు ఓటీటీలలో వైవిధ్యమైన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. థియేటర్స్‌లో చూస్తే మే 30న భైరవం చిత్రం రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. ఈ మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి. నారా రోహిత్, మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కలిసి నటిస్తుండడంతో ఈ చిత్రాన్ని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన షష్టిపూర్తి కూడా మే 30న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఇక ఈ వారం కూడా వివిధ ఓటీటీల్లో 19 సినిమాలు స్ట్రీమింగ్ అయ్యేందుకు సిద్ధం అయ్యాయి. ఇందులో హారర్, క్రైమ్, థ్రిల్లర్, రొమాంటిక్, యాక్షన్, కామెడీ కంటెంట్ కలిగిన చిత్రాలు ఉన్నాయి. నెట్ ఫ్లిక్స్, అమెజాన్, ఆహా జీ5, హాట్‌స్టార్ వంటి ఓటీటీల్లో ఈ సినిమాలు అందుబాటులో ఉండనున్నాయి.నెట్‌ఫ్లిక్స్‌లో.. చూస్తే.. మే 23న ఫర్గెట్ యూ నాట్ ఇంగ్లీష్ కామెడీ వెబ్‌సిరీస్, మే 23 ఫియర్ స్ట్రీట్ ప్రామ్ క్వీన్ ఇంగ్లీష్ హారర్ థ్రిల్లర్ సినిమా, మే 23 ఎయిర్ ఫోర్స్ ఎలైట్ ఇంగ్లీషు సినిమా, మే 23 బిగ్ మౌత్ సీజన్ 8 ఇంగ్లీషు వెబ్‌సిరీస్, మే 23 ఆఫ్ ట్రాక్ 2 స్వీడిష్ సినిమా, మే23 అన్ టోల్డ్ ద ఫాల్ ఆఫ్ ఫ్రవ్ ఇంగ్లీష్ సినిమా, మే 24 ద వైల్డ్ రోబో తెలుగు డబ్బింగ్ ఇంగ్లీషు సినిమాలు స్ట్రీమ్ కానున్నాయి. మే 29 నుండి హిట్ 3 స్ట్రీమ్ కానుంది. మే 31వ తేది నుండి రెట్రో సినిమా స్ట్రీమ్ కానుంది. మే 25 నుండి సికిందర్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక ఆహాలో.. మే 23 అర్జున్ సన్నాఫ్ వైజయంతి తెలుగు సినిమా స్ట్రీమింగ్ అవుతుండగా, మే 23 వల్లమై తమిళ క్రైమ్ సినిమా స్ట్రీమ్ అవుతుంది.జియో హాట్‌స్టార్‌లో.. మే 23 ఫైండ్ ద ఫర్జీ హిందీ గేమ్ షో, మే 24 పీవీ యూజ్ హిమ్ సెల్ఫ్ అటమెరికన్ వెబ్‌సిరీస్, మే 23 ఫౌంటెన్ ఆఫ్ యూత్ అమెరికన్ థ్రిల్లర్ సినిమా స్ట్రీమ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో..మే 23 సారంగపాణి జాతకం తెలుగు కామెడీ సినిమా స్ట్రీమ్ అవుతుండగా, మే 3 అభిలాషం మలయాళం రొమాంటిక్ సినిమా సినిమా స్ట్రీమ్ కానుంది. మొత్తానికి ఈ వారం ఓటీటీలో ప్రేక్షకులను అలరించేందుకు పలు ఆసక్తికరమైన సినిమాలు, వెబ్ సిరీస్‌లు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. వీటిలో ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న సల్మాన్ ఖాన్ సికందర్, నాని హిట్ 3, క్రిమినల్ జస్టిస్ ఎ ఫ్యామిలీ మ్యాటర్, కెప్టెన్ అమెరికా బ్రేవ్ న్యూ వరల్డ్ లాంటి ఆసక్తికర చిత్రాలు ఉన్నాయి.

## వీడిన సస్పెన్స్.. నవీన్ పొలిశెట్టి అనగనగా
## ఒక రాజు థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్




మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు (%ూాఉుర్తుఉుర్తు ూఉ ఞుయబ%). ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో వైరల్ అవుతోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా నవీన్ పొలిశెట్టికి ప్రమాదం కారణంగా ఆలస్యమైంది. తాజాగా మేకర్స్ చాలా రోజులకు రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు.ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తుండటం చూడొచ్చు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా..రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు.నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.

## అప్పుడే ఓటీటీలోకి సూర్య రెట్రో.. రెస్పాన్స్ ఎలా ఉంటుందో మరి..?




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రాజెక్ట్ రెట్రో సూర్య 44 గా వస్తోన్న ఈ మూవీకి కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయింది. రెట్రో ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయింది.ఈ మూవీ పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రెట్రో తెలుగు, తమిళంతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో సందడి చేయనుంది రెట్రో. థియాట్రికల్ రిలీజైన నెల వ్యవధిలో ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న ఈ చిత్రం మరి ఎలాంటి స్పందన రాబట్టుకుందనేది చూడాలి.ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మించిన ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేశాడు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com